# పెన్ పవర్

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 120 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 5 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :120 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 5 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## మా పునాది వల్లే ఈ మైలురాయి

### భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్

- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
- ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య
- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు.

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం
- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు



పెన్ పవర్ డెస్క్:భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుం దని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన.. చర్చలతోనే పరిష్కారమని సూచన




- వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం
- నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు
- తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం
- వెనిజులా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం
- చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు

వివరాలు 2లో..

## ఏఐ 'గ్రోక్'పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు



- 'గ్రోక్' ఏఐతో అశ్లీల కంటెంట్ వ్యాప్తిపై కేంద్రం సీరియస్
- ఎలాన్ మస్క్ 'ఎక్స్' యాజమాన్యానికి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- చట్టవిరుద్ధ కంటెంట్‌ను తొలగిస్తున్నామని స్పష్టం చేసిన ఎక్స్
- నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామన్న యాజమాన్యం

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం... మంత్రి నారా లోకేశ్ స్పందన





- భోగాపురం ఎయిర్‌పోర్టులో విజయవంతంగా తొలి విమానం ల్యాండింగ్
- ఢిల్లీ నుంచి వచ్చిన విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, అధికారులు
- రన్‌వే, సిగ్నలింగ్ వ్యవస్థలను పరీక్షించేందుకు ట్రయల్ రన్ నిర్వహణ
- 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయన్న మంత్రి లోకేశ్
- వచ్చే 4-5 నెలల్లో సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు

వివరాలు 2లో..

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం... కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

- రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన 15 ఏళ్ల బాలుడి అవయవదానం
- ఐదుగురికి ప్రాణం పోసిన బాలుడి కుటుంబానికి సీఎం చంద్రబాబు ప్రశంస
- వారి నిర్ణయం ఎంతో ఆదర్శనీయమన్న ముఖ్యమంత్రి
- గుండె మార్పిడి చేసిన తిరుపతి పద్మావతి ఆసుపత్రి వైద్యులకు అభినందనలు



వివరాలు 2లో..




## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం


- విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్
- విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- 96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు
- జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. ఇవాళ ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు.అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ

వివరాలు 2లో..


## పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం... సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

- పోలవరం విస్తరణపై ఏపీకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన తెలంగాణ
- గోదావరి జలాల్లో తమ వాటా కోసం న్యాయపోరాటానికి సిద్ధం
- ముంబైలో సీనియర్ న్యాయవాదితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ భేటీ
- అక్రమ విస్తరణ పనులు ఆపాలని పిటిషన్‌లో విజ్ఞప్తి
- ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు నిలిపేయాలని కోరిన తెలంగాణ



వివరాలు 2లో..

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా



- రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య
- రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం
- కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం

వివరాలు 2లో..

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్,

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## స్టాలిన్...విజయ్..మధ్యలో కాంగ్రెస్

తమిళనాడులో రాజకీయం రసవత్తరంగా ఉండబోతోందా అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తే అదే అనిపిస్తోంది అంటున్నారు. ఈ ఏడాది మే నెలలో తమిళనాడు శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో రెండోసారి గెలిచి తన అధికారాన్ని నిలబెట్టుకోవాలని డీఎంకే చూస్తోంది. ఇక డీఎంకే కూటమిలో కాంగ్రెస్ వామపక్షాలు ఇతర చిన్న పార్టీలు ఉన్నాయి. 2021 ఎన్నికల్లో ఈ పార్టీలు అన్నీ కలసి అత్యధిక సీట్లను గెలుచుకున్నాయి. ఈసారి కూడా అదే మ్యాజిక్ ని రిపీట్ చేయాలని డీఎంకే అధినేత ముఖ్యమంత్రి స్టాలిన్ భావిస్తున్నారు. అయితే అయిదేళ్ల పాటు అధికారంలో ఉండడంతో యాంటీ ఇంకెంబెన్సీ అన్నది ఉండబోతోంది. దాంతో పాటుగా కొత్తగా సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం టీవీకే పార్టీ కూడా దూసుకుని వస్తోంది. ఇక బీజేపీ అన్నాడీఎంకే కూడా ఒక స్ట్రాంగ్ ఫోర్స్ గా ఉంది. ఈ నేపథ్యంలో ఓట్ల చీలిక వల్ల ఎవరికి లాభం అన్నది కూడా తెలియడం లేదు అని విశ్లేషణలు ఉన్నాయి.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా :**

తమిళనాడులో స్టార్ హీరోగా ఎంతో పాపులారిటీ కలిగిన విజయ్ టీవీకే పార్టీ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా ఈసారి ఎన్నికల్లో ఉండబోతోంది అని అంటున్నారు. విజయ్ పార్టీతో చెలిమి కోసం బీజేపీ అన్నా డీఎంకే చేయని ప్రయత్నాలు లేవు, గత ఏడాది అక్టోబర్ లో విజయ్ సభలో 40 మందికి పైగా జనాలు చనిపోవడంతో ఆ ఘటన మీద విజయ్ పార్టీ ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలో బీజేపీ అన్నా డీఎంకే మద్దతుగా నిలిచాయి. అయితే టీవీకే అయితే మొదటి నుంచి బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉంటోంది. ద్రవిడ భావజాలంతోనే ఆ పార్టీ ముందుకుస్ సాగుతోంది. పైగా తమిళనాడులో ద్రవిడ భావజాలం బలంగా లేదని దానిని కొనసాగించే విషయంలో డీఎంకే అన్నా డీఎంకే రెండూ ఫెయిల్ అయ్యాయన్నది టీవీకే ప్రధాన విమర్శగా ఉంది. దాంతో బీజెపేఎ అన్నా డీఎంకే కూటమి వైపు టీవీకే చేరేది ఉండదని అంతా అనుకుంటున్నారు.

**అనూహ్యంగా కాంగ్రెస్ :**

అయితే ఇపుడు మరో కొత్త విషయం చర్చకు వస్తోంది. అదేంటి అంటే టీవీకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటుందని. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ఉంది. తమిళనాడులో డీఎంకే తో కాంగ్రెస్ ఉంది. మరి విజయ్ పార్టీ టీవీకేకి దీనిలో ఎక్కడ చోటు అన్న ప్రశ్న అయితే ఉండనే ఉంది. కానీ రాజకీయాల్లో కాదేదీ అనర్హం అన్నట్లుగా ఇపుడు టీవీకే పార్టీ ఆలోచనలు ఉన్నాయని అంటున్నారు. ఒంటరిగా పోటీ చేస్తే అధికారంలోకి రావడం కష్టమన్న ఆలోచన కూడా ఆ పార్టీకి ఉంది. దాంతో జాతీయ స్థాయిలో విపక్షంలో పెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్ తో చేతులు కలిపితే ఎలా ఉంటుంది అన్నదే టీవీకే ప్రస్తుతం సాగుతున్న చర్చగా చెబుతున్నారు.

**కీలక వ్యాఖ్యలతో :**

ఇక టీవీకే జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్న గెరాల్డ్ తాజాగా చేసిన కీలక వ్యాఖ్యలే దీనిని సంకేతం అని అంటున్నారు. ఆయన టీవీకే కాంగ్రెస్ సహజ మిత్రులు అన్నట్లుగా వ్యాఖ్యానించారు. రెండు పార్టీలూ లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని కూడా ఆయన చెబుతూనే మతతత్వానికి తాము వ్యతిరేకమని బీజేపీకి పరోక్షంగా దూరం అన్నట్లుగా చెప్పేశారు. అంతే కాకుండా తమ నాయకుడు విజయ్ అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంచి మిత్రులు అని కూడా గెరాల్డ్ చెప్పడం విశేషం.

**డీఎంకే సంగతేంటి :**

అయితే విజయ్ పార్టీ టీవీకే కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పనిచేయడానికి తమకు అభ్యంతరం లేదన్నట్లుగా గట్టి సంకేతాలు పంపించారు. అదే సమయంలో స్థానిక కాంగ్రెస్ నేతలతో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించుకోవాలని ఆయన అంటున్నారు. అంటే తమిళనాడులోని కాంగ్రెస్ నేతలు అయితే డీఎంకేతో ఉంటున్నారు. పొత్తు వారితోనే అని కూడా చెబుతున్నారు. అందుకే జాతీయ నాయకత్వం మీదనే భారం వేస్తూ బంతిని ఆ వైపుగా గెరాల్డ్ నెట్టారు అని అంటున్నారు. బీజేపీ అన్నా డీఎంకే పార్టీల మధ్య పొత్తు ఉంది. బీజేపీకి జాతీయ స్థాయిలో అధికార బలం ఉంది, అన్నా డీఎంకే కి లోకల్ గా పట్టుంది. క్యాడర్ బేస్ ఉంది. దాంతో పాటుగా సహజంగా అధికార పార్టీ వ్యతిరేకత వారికే మళ్ళుతుంది. విజయ్ టీవీకే ఒంటరిగా పోటీ చేస్తే బీజేపీ అన్నా డీఎంకే కి లబ్ది కలుగుతుందని డీఎంకే వ్యతిరేక ఓట్ల కంటే బీజేపీ వ్యతిరేక ఓట్లనే టీవీకే చీలుస్తుంది అన్న విశ్లేషణ ఉంది. దాంతోనే కాంగ్రెస్ తో పొత్తుకు టీవీక ఆసక్తి చూపుతోంది అని అంటున్నారు. చూడాలి మరి కాంగ్రెస్ ఆలోచన ఏమిటో. అటు స్టాలిన్ బలమైన మిత్రుడిగా ఉన్నారు, ఆయనను కాదని కాంగ్రెస్ విజయ్ పార్టీ టీవీకే వైపు వస్తుందా అన్నదే పెద్ద ప్రశ్న.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు తొలి విమానం...
# మంత్రి నారా లోకేశ్ స్పందన

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం తొలిసారి విమానం ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఏ320 కమర్షియల్ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా భోగాపురం ఎయిర్ పోర్టులో ల్యాండ్ అయింది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర అధికారులు ప్రయాణించారు.విమానాశ్రయం ప్రారంభానికి ముందు రన్‌వే, నావిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించేందుకు ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో,

ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయి తుది దశకు చేరుకున్నట్లు స్పష్టమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలనేది నారా లోకేశ్ ఆలోచన అని పేర్కొన్నారు.ఈ చారిత్రక ఘట్టంపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, ప్రధాని మోదీ దార్శనికతతో 2014-19 ఎన్డీఏ హయాంలో ప్రారంభించిన ఈ విమానాశ్రయం, 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్రను కొత్త శిఖరాలకు చేర్చుతుందని ధీమా వ్యక్తం చేశారు.

సుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో జీఎంఆర్ సంస్థ పీపీపీ పద్ధతిలో ఈ ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దారు. రానున్న 4-5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పోలవరంపై ఏపీతో న్యాయపోరాటం...
# సుప్రీంలో వాదనలకు తెలంగాణ సర్కారు సిద్ధం

గోదావరి నదీ జలాల్లో తమకు దక్కాల్సిన వాటా విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులను తాము అంగీకరించలేది లేదంటూ, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సీనియర్ న్యాయ నిపుణులతో సమావేశమయ్యారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టును వ్యతిరేకించేందుకు న్యాయపరమైన చర్యలను తెలంగాణ ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో భేటీ అయ్యారు. కోర్టులో రాష్ట్రం తరపున సమర్థవంతమైన,

బలమైన వాదనలు వినిపించాలని వారు న్యాయ నిపుణులను కోరారు. అవసరమైన అన్ని పత్రాలు, ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం కార్యాలయం అప్రమత్తం చేసింది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పోలవరం ప్రాజెక్టును బనకచర్ల లేదా నల్లమల సాగర్‌తో అనుసంధానించే విస్తరణ పనులను ఏపీ ప్రభుత్వం చేపడుతోందని పిటిషన్‌లో ఆరోపించింది. ఈ పనులను తక్షణమే ఆపాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని కోరింది. ఆమోదించిన అసలు డిజైన్ ప్రకారమే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరగాలని స్పష్టం చేసింది.తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నల్లమల సాగర్ ప్రాజెక్టు నివేదికలను

పరిశీలించడాన్ని కూడా పిటిషన్‌లో తప్పుబట్టింది. కేంద్ర జల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించి ఏపీ ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేస్తోందని, ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు, ఆర్థిక సహాయం నిలిపివేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ పిటిషన్ త్వరలో సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.

## బ్రెయిన్ డెడ్ బాలుడి అవయవదానం...
## కుటుంబాన్ని అభినందించిన సీఎం చంద్రబాబు

రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి అవయవాలను దానం చేసి, ఐదుగురికి ప్రాణం పోసిన కర్నూలు జిల్లాకు చెందిన కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనస్ఫూర్తిగా అభినందించారు. ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శనీయమని, సమాజానికి స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన 15 ఏళ్ల బాలుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయ్యాడు. ఈ విషాద సమయంలోనూ ఆ బాలుడి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకొచ్చి అవయవదానానికి అంగీకరించారు. వారి నిర్ణయం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించింది. ఈ గొప్ప త్యాగం గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ కుటుంబాన్ని ప్రశంసలతో ముంచెత్తారు.ఇదే సమయంలో, తిరుపతిలోని శ్రీ పద్మావతి హృదయాలయ వైద్యులను కూడా సీఎం అభినందించారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఒక యువతికి విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స చేసినందుకు వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## భోగాపురం కల సాకారం..
## ల్యాండైన తొలి విమానం

- మొదటి పేజి తరువాయి

జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా

- మొదటి పేజి తరువాయి

ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. "నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు" అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు.వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి.

సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## మా పునాది వల్లే ఈ మైలురాయి

- మొదటి పేజి తరువాయి

ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జగన్ స్పందిస్తూ, "మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణం" అని వివరించారు.ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏఐ 'గ్రోక్'పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్)కు భారత ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎక్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) టూల్ 'గ్రోక్' ద్వారా అశ్లీల, అసభ్యకర కంటెంట్ సృష్టి, వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించింది. దీనిపై 72 గంటల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'గ్రోక్' లేదా ఎక్స్‌ఏఐ (IAI)కి చెందిన ఇతర సర్వీసులను దుర్వినియోగం చేసి అశ్లీల, నగ్న, అసభ్యకరమైన కంటెంట్‌ను హోస్ట్ చేయడం, ప్రచురించడం, షేర్ చేయడం వంటివి జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొంది.కేంద్రం ఆదేశాలపై ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్ కార్ప్' ఆదివారం స్పందించింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు, ముఖ్యంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (జుూూవీ)కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటూనే ఉన్నామని తెలిపింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని 'ఎక్స్ సేఫ్టీ' విభాగం వెల్లడించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కోసం 'గ్రోక్'ను వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని

మస్క్ చేసిన పోస్టుకు 'ఎక్స్ సేఫ్టీ' బదులిచ్చింది.

నిబంధనలు పాటించని పక్షంలో ఐటీ చట్టం,బీఎన్ఎస్, ఇతర చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రం హెచ్చరించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కాకుండా 'గ్రోక్' సాంకేతిక, పాలనాపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను సమగ్రంగా సమీక్షించాలని కూడా ఎక్స్‌ను ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోవాల్సి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

## మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన..
## చర్చలతోనే పరిష్కారమని సూచన

వెనిజులాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనిజులాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈ కేసులో మదురో భార్య, కుమారుడితో పాటు పలువురు ఉన్నతాధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు.మదురో అరెస్ట్ నేపథ్యంలో వెనిజులా సుప్రీంకోర్టు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించింది. దేశ సమగ్రత, పరిపాలనా కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు పేర్కొంది.

**వెనిజులా పరిణామాలపై భారత్ ఆందోళన**

ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనిజులాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## వెనెజువెలాపై అమెరికా దాడి... కాంగ్రెస్ పార్టీ స్పందన

వెనెజువెలాలో చోటుచేసుకున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అమెరికా బలగాలు అదుపులోకి తీసుకోవడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని స్పష్టం చేసింది. ఆదివారం నాడు కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "గత 24 గంటల్లో వెనెజువెలాకు సంబంధించి అమెరికా తీసుకున్న చర్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సుస్థిరమైన అంతర్జాతీయ చట్టాలను ఏకపక్షంగా ఉల్లంఘించలేరు" అని పేర్కొన్నారు.శనివారం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై అమెరికా సైనిక దళాలు భారీస్థాయిలో దాడి చేసి, అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తాత్కాలికంగా, వెనెజువెలా పాలనను తామే చూసుకుంటామని కూడా ఆయన స్పష్టం చేశారు. కొన్ని నెలలుగా కొనసాగుతున్న సైనిక సన్నాహాల తర్వాత అమెరికా డెల్టా ఫోర్సెస్ ఈ ఆపరేషన్ నిర్వహించాయి.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నార్కో-టెర్రరిజం వంటి తీవ్రమైన ఆరోపణలపై క్రిమినల్ విచారణ నిమిత్తం మదురోను న్యూయార్క్‌కు తరలించారు. అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయనపై దాఖలు చేసిన అభియోగపత్రాలను బహిర్గతం చేసిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. శనివారం రాత్రి ఆయన న్యూయార్క్‌కు చేరుకున్నారు.కాంగ్రెస్ స్పందనకు సమాంతరంగా, వామపక్ష పార్టీలు కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండించాయి. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆదివారం నిరసన చేపట్టాయి. వెనెజువెలాపై అమెరికా సైనిక దురాక్రమణకు పాల్పడిందని సీపీఎం నాయకత్వం ఆరోపించింది. ఆ దేశంలోని చమురు వనరులను చేజిక్కించుకోవడానికే అమెరికా ఈ దాడికి పాల్పడిందని నిరసనకారులు ఆరోపించారు. మరోవైపు, వెనెజువెలాలో తాజా పరిణామాలు ఆందోళన కలిగించే విషయమని భారత ప్రభుత్వం పేర్కొంది.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఓటమి ప్రభుత్వం చొరవ



**గాజువాక పెన్ పవర్, జనవరి 04:**జీవీఎంసీ 66 వార్డులో ఈ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, వార్డులో సీతారాం నగర్ లో ఎన్నో ఏళ్లుగా ఏ అభివృద్ధికి నోచుకోలేని డ్రైన్లు రోడ్లు ఈరోజు మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ,గాజువాక శాసనసభ్యుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పనులని దగ్గరుండి పరిశీలిస్తున్న వార్డు తెలుగుదేశం నాయకత్వం, అధ్యక్షులు గోమాడ వాసు, క్లస్టర్, మైనారిటీ అధ్యక్షులు, మహమ్మద్ భాష, తెలుగుదేశం నాయకులు కోటి, వర్క్ ఇన్స్పెక్టర్, గంగాధర్, కాంట్రాక్టర్ గణేష్, క్వాలిటీ కంట్రోల్ అధికారుల సమక్షంలో జరుగుతున్న పనుల్ని పరిశీలించటం జరిగింది, అభివృద్ధి, సంక్షేమం, ప్రజల భద్రత, విద్యార్థుల భవిష్యత్తు, అన్ని సమపాలుగా తీసుకెళ్లే బాధ్యత ఈ కూటమి ప్రభుత్వానికి సాధ్యం

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఎల్టిపిలతో కుమ్మక్కై టిడిఆర్ల ముసుగులో ప్లానింగ్ నిబంధనలకు తూట్లు!







- జోన్10లో ప్లానింగ్ అండతో అక్రమ టిడిఆర్లతో అపార్టుమెంట్ నిర్మాణం?
- మొదటి ప్లాన్లో నిబంధనల ఉల్లంఘున!
- రివైజ్డ్ ప్లాన్లో అక్రమాలకు చట్టబద్ధత..?
- నిబంధనల ప్రకారం ఇది సాధ్యమేనా..?
- టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్రపై అనుమానాలు!
- రెసిడెన్షియల్ అపార్టుమెంట్ భద్రతపై ప్రశ్నార్థకం..?

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 4 :** పట్టణ ప్రణాళిక నిబంధనలను పక్కనపెట్టి, ఎల్టిపి (లైసెన్స్ టౌన్ ప్లానర్)లతోను కొందరు టౌన్ ప్లానింగ్ అధికారులతోను బిల్డర్లు కుమ్మక్కై టిడిఆర్ ముసుగులో అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా జోన్ 10 పరిధిలో జరుగుతున్న ఒక అపార్టుమెంట్ నిర్మాణం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది.

టిడిఆర్ల పేరుతో నిబంధనల ఉల్లంఘునా?

పట్టణ విస్తరణలో రహదారి వెడల్పు, ఓపెన్ స్పేస్, ప్రజాప్రయోజనాల కోసం భూమి ఇచ్చిన వారికి పరిహారంగా టిడిఆర్లను మంజూరు చేస్తారు.

అయితే తాజా ఆరోపణల ప్రకారం, అర్హతలేని నిర్మాణాలకు లేదా అసంపూర్తి నెట్ బ్యాక్లు నిర్మాణాలకు టిడిఆర్లు వినియోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. జోన్లో అధికారుల అండతో ఎల్టిపిల సంతకాలు, స్కెచ్లలో వ్యత్యాసాలు, ఫైళ్ల పరిశీలనలో అధికారుల నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక మౌనం వంటి అంశాలు అనుమానాలకు తావిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. "అధికారుల అండ లేకుండా ఇంత పెద్ద అపార్టుమెంట్ నిర్మాణం ఎలా సాగుతుందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**పట్టణ ప్రణాళికకు తూట్లు?**

నియమావళి ప్రకారం ఉండాల్సిన రహదారి వెడల్పు, పార్కింగ్, డ్రైనేజ్ ప్రమాణాలు పూర్తిగా పాటించకుండా నిర్మాణాలు జరిగితే, ట్రాఫిక్ సమస్యలు, వర్షాకాలంలో నీటి నిల్వలు

భవిష్యత్లో భద్రతా ప్రమాదాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ టిడిఆర్లతో అనుమతించిన అధిక అంతస్తుల నిర్మాణం పట్టణ ప్రణాళిక సారాంశానికే భంగం కలిగిస్తుందన్న విమర్శలున్నాయి. ఎల్టిపిలు టిడిఆర్లు పేరుతో మున్సిపల్ రూల్స్ను నీరుగార్చుతూ, కోట్ల విలువైన రియల్ ఎస్టేట్ అక్రమాలకు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వేదికగా మారుతోందా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

జివిఎంసి 92వ వార్డు పరిధి, వెంకటాపురం, అజంతాపార్క్ లేఅవుట్లో నిర్మాణంలో ఉన్న ఒక రెసిడెన్షియల్ అపార్టుమెంట్ కేసు ఇప్పుడు పెద్ద దుమారంగా మారింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే నెం.6 పార్టు, బి.ఏ. నెం.1086/3124/బి/జెడ్/విఏఎమ్/2024, ప్లాట్ నెం.126, డోర్ నెం.4-164/4, ఎల్.పి. నెం.35/88, అజంతాపార్క్ లేఅవుట్, వెంకటాపురం ప్రాంతంలో నవనిర్మాణ ఇంజనీరింగ్ అండ్ టెక్నోకార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నిర్మిస్తున్న రెసిడెన్షియల్ అపార్టుమెంట్పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**మొదటి ప్లాన్ నిబంధనల ఉల్లంఘున..**

2025 ఏప్రిల్ 25న మంజూరైన మొదటి బిల్డింగ్ ప్లాన్ ప్రకారం స్టిల్ట్ + గ్రౌండ్ + ఫస్ట్ + సెకెండ్ ఫ్లోర్లు ప్రతి ఫ్లోర్కు 2 యూనిట్లు చొప్పున మొత్తం 6 యూనిట్లకు అనుమతి. ఈ ప్లాన్ ప్రకారం ఫ్రంట్ సెట్బ్యాక్ 2 మీటర్లు, రేర్, సైడ్ 1, సైడు టు సెట్బ్యాక్లు 1.5 మీటర్లు ఉండాలి.

కానీ వాస్తవ నిర్మాణంలో ప్లాన్లో చూపిన నెట్ సెట్బ్యాక్లు పూర్తిగా వదలకుండా నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రివైజ్డ్ ప్లాన్ అక్రమాలకు చట్టబద్ధత..?**

సెట్బ్యాక్ డివియేషన్తో నిర్మాణం కొనసాగుతుండగానే, 2024 నుంచి 2025 మధ్య ఐదు సార్లు బిల్డింగ్ ప్లాన్ను రీ-సబ్మిట్ చేయడం జరిగింది. ఈ రివైజ్డ్ ప్లాన్లలో

ఫ్రంట్ సెట్బ్యాక్ను 2 మీటర్ల నుంచి 1.5 మీటర్లకు, మిగతా మూడు పక్కల సెట్బ్యాక్లను 1.5 మీటర్ నుంచి, 1 మీటర్కు కుదించి, ఎల్టిపిలు ద్వారా డబుల్ టిడిఆర్లు అనుమతులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**నిబంధనల ప్రకారం ఇది సాధ్యమేనా..?**

పట్టణ ప్రణాళిక నిబంధనల ప్రకారం మొదటి ప్లాన్లోనే సెట్బ్యాక్ డివియేషన్ ఉన్న భవనానికి టిడిఆర్లతో రివైజ్డ్ ప్లాన్కు వెళ్లే అర్హత ఉండదు. ముఖ్యంగా నెట్ సెట్బ్యాక్లు లేకపోతే టిడిఆర్లు వర్తించవు అయినా కూడా ఈ భవనానికి డబుల్ టిడిఆర్లు మంజూరు కావడం అధికారుల ప్రత్యక్ష సహకారంతోనే జరిగిందా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**అధికారుల పాత్రపై అనుమానాలు..**

ఈ వ్యవహారంలో సిటీ ప్లానర్ మీనా కుమారి,
డిప్యూటీ సిటీ ప్లానర్ టి.జి.రామ్మోహన్,
అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రామలింగేశ్వరెడ్డి, సబాన్ శాస్త్రి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు పద్మ, గోపన్నల పాత్రపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం,

భారీ ముడుపులు తీసుకొని, అర్హత లేని భవనానికి టిడిఆర్లు మంజూరుచేసి, మున్సిపల్ పట్టణ ప్రణాళిక చట్టాలను తుంగలో తొక్కారు.

**అపార్టుమెంట్ భద్రతపై ప్రశ్నార్థకం..**

వాస్తవంగా నిర్మాణంలో ఫ్రంట్ కేవలం 4 అడుగులే, మిగతా మూడు పక్కల ఒక్కో అడుగు మాత్రమే నెట్ సెట్బ్యాక్ వదిలినట్లు సమాచారం. ఇలాంటి నిర్మాణం వల్ల అగ్నిమాపక ప్రమాదాలు, వాహనాల ప్రవేశం అత్యవసర పరిస్థితుల్లో భద్రత, నివాసితుల ప్రాణభద్రత అన్నీ ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడింది.

**ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందా..?**

ఎల్టిపిలు, టిడిఆర్లు ప్రజా ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన విధానాలు. కానీ అవే ఇప్పుడు అక్రమ నిర్మాణాలకు ఆయుధాలుగా మారాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై విజిలెన్స్, యాంటీ కరప్షన్ బ్యూరో, రాష్ట్ర పట్టణ ప్రణాళిక శాఖ స్వతంత్రంగా విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, పట్టణ ప్రణాళిక నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

లేదంటేడ ఎల్టిపిలు, టిడిఆర్ల పేరుతో నగరం మొత్తం అక్రమ కాంక్రీట్ అడవిగా మారే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై స్వతంత్ర విచారణ చేపట్టాలని, సంబంధిత టిడిఆర్ సర్టిఫికెట్లను రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అవసరమైతే రాష్ట్ర స్థాయి విజిలెన్స్ లేదా ప్రత్యేక కమిటీతో విచారణ జరపాలని వారు కోరుతున్నారు.

## జిల్లా ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం కలెక్టరేట్లో ప్రత్యేక వేదిక

**అర్జీదారులకు కాల్ సెంటర్ 1100, 'మీ కోసం' వెబ్సైట్ వినియోగంపై కలెక్టర్ సూచన**



**విశాఖ, దక్షిణం, పెన్ పవర్ జనవరి 04:**జిల్లా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు సోమవారం విశాఖపట్నం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టంపీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరిగే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.

ప్రజలు తమ పూర్తి వివరాలతో పా టు సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. గతంలో అర్జీలు ఇచ్చిన వారు సంబంధిత స్లిప్పులను తీసుకురావాలన్నారు. సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుల ఫోన్కు మెసేజ్ వస్తుందని, అందు వల్ల ఫోన్ను పరిశీలించుకోవాలని తెలిపారు. నోటీసులు, ఎండార్స్మెం ట్లు వాట్సాప్ ద్వారా పంపిస్తున్నామ ని, అలాగే ఎండార్స్మెంట్ను రిజిస్టర్డ్ పోస్టు ద్వారా సంబంధిత చిరునామా కు పంపిస్తున్నామని వివరించారు.

అర్జీ దాఖలు చేసే సమయంలో వివరాలను సరిగా, స్పష్టంగా పూరించాలని, పునరావృత అర్జీలు సమర్పించే వారు పాత రసీదును తప్పనిసరిగా తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ప్రజలు ఈ పీజీఆర్ఎస్ వేదికను సద్వినియో గం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కోరారు.

కాల్ సెంటర్1100 సేవలు వినియో గించాలి అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదుల స్థితిగతులు తెలుసుకోవాలన్నా 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 నంబర్కు కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే అర్జీలు నమోదు చేసుకునేం దుకు వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ను ఉపయోగించుకోవచ్చు న్నారు. ప్రజలు అందుబాటులో ఉన్న ఈ సేవలను వినియోగించుకొని సమస్యలకు త్వరిత పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసంక్షేమంలో ఘోర వైఫల్యం

**రైతుల నుంచి మహిళల వరకు అందరికీ మోసం**
**రెండేళ్ల చంద్రబాబు పాలనపై విపక్ష నేత**
**బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04** :రెండేళ్లుగా అధికారంలో ఉన్న చంద్రబాబు నా యకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజాసం క్షేమంలో పూర్తిగా విఫలమైందని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు, విద్యార్థులు, మహిళ లు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. విశాఖప ట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడి యాతో మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.రెండేళ్ల బాబు పాలనలో వ్యవ సాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపో యిందని తేల్చిచెప్పారు. కనీసం రైతులకు యూ రియా సరఫరా చేయలేని అసమర్థ ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం మారిందన్నారు. రూ.260 ధర ఉన్న యూరియాను రైతులు రూ.500లకు బ్లాక్లో కొనాల్సిన దుస్థితి నెలకొందని విమర్శిం చారు. ఒడిశా నుంచి అక్రమంగా యూరియా తెచ్చుకుని శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో రైతులు అవసరాలు తీర్చుకుంటున్నారని పేర్కొన్నారు.

పంటల బీమా గాలికొదిలేసిన ప్రభుత్వం వైయస్ జగన్ ప్రభుత్వంలో రైతు ల పంట బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించిందని గుర్తు చేసిన బొత్స.. ప్రస్తుతం రైతే ప్రీమియం కట్టుకోవాలని చెప్పడం దారుణమ న్నారు. రైతులు ప్రీమియం చెల్లించినా ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో బీమా పరిహా రం అందడం లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో బీమా కంపెనీలు కూడా ప్రీమియం తీసుకోవ డానికే వెనుకాడుతున్నాయని ఆరోపించారు.

రెండేళ్లుగా వితంతు పింఛన్ల ఊసే లేదు గత రెండేళ్లుగా కొత్తగా ఒక్క వితంతు పింఛన్ కూడా మంజూరు చేయలేదని బొత్స విమర్శించారు. వైయస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఏడాది రెండు విడతలుగా వితంతు పింఛన్లు ఇచ్చామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్నా, భర్తలను కోల్పోయిన పేద మహి ళలకు పండగలే లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వితంతువుల పట్ల ప్రభుత్వం కనీస మానవత్వం కూడా చూపడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

మూతపడుతున్న చక్కెర కర్మాగా రాలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో చెరుకు కర్మాగా రాలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన బొత్స.. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో మార్క్ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవ డం లేదని ప్రశ్నించారు. చెరుకు రైతులను ఆదు కోకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

సూపర్ సిక్స్ హామీలకు అడ్రస్ లేదు సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా గాలి కొదిలేశారని బొత్స ఆరోపించారు. అమ్మ ఒడి పథకంలో దాదాపు మూడు లక్షల మంది పిల్ల లకు డబ్బులు అందలేదన్నారు. పీ4 పేరుతో పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన ప్రభుత్వం ఇప్ప టివరకు దత్తత తీసుకున్నవారికి ఏం ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. పింఛన్లు, నిరుద్యో గ భృతి వంటి హామీలు ఎక్కడ అమలయ్యా యో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశా రు.

లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిం ది రామతీర్థం ఘటన సమయంలో పెద్ద ఎత్తున హడావుడి చేసిన కూటమి పార్టీలు, ద్రాక్షారా మం శివలింగం ధ్వంసం ఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. జంతుబలి కేసులో నిందితులను నడిరోడ్డుపై నడిపించడం సమంజసమా అని నిలదీశారు. వాహనాలు లేవని చెప్పిన డీజీపీ వ్యాఖ్యలు హాస్యాస్పదమ ని విమర్శించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిం చాలి రాయలసీమ ఎత్తిపోతల



పథకాన్ని తానే ఆపేశానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన వ్యాఖ్యలపై ఏపీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని బొత్స ప్రశ్నించారు. స్పందించకపోవడం ద్వారా ఆ వ్యాఖ్యలు నిజమే అన్నట్లుగా ఉందన్నారు.

భోగాపురం ఎయిర్పోర్టు వైయస్ జగన్ హయాంలోనే

భోగాపురం ఎయిర్పోర్టుకు వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే పునాది పడిందని బొత్స స్పష్టం చేశారు. భూసేకరణ, అనుమతులు, టెం డర్లు అన్నీ మా ప్రభుత్వమే పూర్తి చేసిందన్నా రు. జీఎంఆర్ సంస్థ విజయవంతంగా ట్రయల్ రన్ పూర్తి చేయడం అభినందనీయమని తెలిపా రు. అయితే ఎయిర్పోర్టుకు అవసరమైన కనెక్టి విటీ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవే పనులపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించా రు.చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగిస్తోందని విమర్శించిన బొత్స..

ఈ ప్రభుత్వానికి భగవంతుడు అయినా మంచి బుద్ధి ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాష్ట్రం ఎటు పోతుందో ప్రజలు ఆలోచించాల్సిన సమ యం వచ్చిందని వ్యాఖ్యానించారు.

## దగ్గరుండి వీధి బల్బులు వేయించిన ఎంపిటిసి నాగమణి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా,గూడెం కొత్తవీధి మండలం గూడెం కాలనీలో స్థానిక ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి దగ్గరుండి వీధి బల్బుల ఏర్పాటును చేపట్టారు.కాలనీలో రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలియజేయడంతో స్పందించిన ఆమె వెంటనే చర్యలు తీసుకున్నారు. కొత్త బల్బులు ఏర్పాటు చేయించి వెలుగులు నింపారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. వీధి బల్బుల ఏర్పాటు వల్ల కాలనీవాసులు భద్రతతో పాటు సౌకర్యంగా రాకపోకలు సాగించవచ్చని అన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వైసీపీ సీనియర్ నేత

* యల్లాజీకి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి రూ.5 వేల ఆర్థిక సాయం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 32వ వార్డు వైసీపీ సీనియర్ నాయకుడు గరికిన యల్లాజీ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మానవతా దృక్పథంతో ముందుకు వ చ్చారు. యల్లాజీ మెడికల్ ఖర్చుల నిమిత్తం వా సుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధుల నుం చి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.
ఆదివారం యల్లాజీ నివాసానికి వెళ్లిన వాసుపల్లి గణేష్ కుమార్ ఆయనను పరామర్శించి, ఆరో గ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రమాదంలో కాలు విరిగిన యల్లాజీకి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెడికల్ ఖర్చు లు, పూర్తిగా కోలుకునే వరకు వైసీపీ కుటుంబం తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించా రు.దక్షిణ నియోజకవర్గంలోని పేద ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ సేవా భావాన్ని పలు వురు ప్రశంసించారు. వైసీపీ శ్రేణులను ఒక కు టుంబ సభ్యుల్లా భావిస్తూ, ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు ముందుండి సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తానని వాసుపల్లి పేర్కొ న్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భారత్, రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ కార్యదర్శి భాను మూర్తి, దక్షిణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, వార్డు నాయకుడు కోటి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిమ్మలపాలెంలో వైభవంగా హిందూ సమ్మేళన కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 4:**మండలంలోని సంకాడ గ్రామపంచాయతీ నిమ్మలపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయలింగేశ్వర దేవాలయం వద్ద హిందూ సమ్మేళన కార్యక్రమం వైభవంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా శరీరక ప్రముక్ జి.నాగబాబు హాజరై భారతమాత చిత్రపటాన్ని జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించడం అయినది. నాగబాబు మాట్లాడుతూ మన సంప్రదాయాన్ని సంస్కృతిని మన పిల్లలకి చిన్నతనం నుండే నేర్పాలని మనమందరము ఐక్యమత్యంగా ఉండాలని వారు సూచించారు,జిల్లా బౌద్ధప్రముక్ జీ.మోహన్ రావు హిందూ ధర్మాన్ని కాపాడుతూ మన గ్రామాన్ని మన రాష్ట్రాన్ని మన దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని ఆయన తెలియజేశారు ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా అన్ని రాష్ట్రాల్లో ప్రతి మారుమూల గ్రామాలలో ఈ యొక్క హిందూ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ దేశగిరి నాగులమ్మ,ఆలయ ధర్మకర్త మామిడి నాగేంద్ర, బాల వికాస్ జిల్లా కో కన్వీనర్ లక్ష్మణరావు, జీ.కే వీధి మండల ధర్మ ప్రచారకులు వీరమిస్టి వీరస్వామి,ఎస్.ఎస్.ఎఫ్ మండల అధ్యక్షులు మొట్టడం పెద్ద బాలరాజు, వివిధ ధార్మిక సంఘాల పెద్దలు వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో మహిళామూర్తులు,గ్రామ పెద్దలు మామిడి బాలయ్య మామిడి మురళీకృష్ణ డి. వీరన్నపడాల్,యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి సోమలింగం,పీసా కార్యదర్శి సింహాచలం,వివిధ గ్రామాల నుండి హిందూ బంధువులు భారీగా పాల్గొనడం జరిగింది

# 48వ వార్డులో శర వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు

* వార్డులో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన గంకల
* ప్రధాన గెడ్డ నిర్మాణ పనులను పరిశీలించిన గంకల

**విశాఖ పెన్ పవర్ జనవరి 4:**గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డు మొత్తం కలకలలాడుతుందని 48వ వార్డు ప్రజలు అంటున్నారు.గ్రేటర్ విశాఖ 48వ వార్డు పరిధిలో గల ఎల్ బి నగర్,ఏ ఎస్ ఆర్ నగర్ ప్రాంతాలలో ఆదివారం నాడు 48వ వార్డ్ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ విస్తృత పర్యటన చేశారు.వార్డులో ఆదివారం ఉదయం నుంచి గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం నిర్వహిస్తూ సాయంత్రం వరకు వార్డులోనే పర్యటన చేసారు.ఈ సందర్భంగా వార్డులో గల ఎల్ బి నగర్,ఏ ఎస్ ఆర్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన గెడ్డ నిర్మాణ పనులను నేరుగా అధికారులు,కాంట్రాక్టర్లు,ప్రజలతో కలిసి పరిశీలించి అభివృద్ధి పనులలో నాణ్యత పరమైన లోపాలు లేకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఇందులో భాగంగా ప్రధాన గెడ్డ నిర్మాణ పనులను గమనించారు.అనంతరం ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించి ఫోన్ లో పలువురు అధికారులను సంప్రదించి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని సూచించారు..ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ వార్డులో గల పలు ప్రాంతంలో గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు పర్యటన చేయడం జరిగిందని,పలు ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని,వార్డులో పలు అభివృద్ధి పనులను ప్రజలతో కలిసి పరిశీలించి అభివృద్ధి పనులలో నాణ్యత పరమైన లోపాలు లేకుండా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించడం జరిగిందని,ఇందులో భాగంగా వార్డు ప్రజల నుంచి వినతులు స్వీకరించినట్లు తెలిపారు. వార్డులో ఎంతో కాలం క్రితం నిర్మించిన ప్రధాన గెడ్డ వార్డులో పలు ప్రాంతాలను కలుపుకొని వెళు_ందని ఇటీవల కురిసిన పలు వర్షాలకు ఈ గెడ్డ ఇరువైపులా ఉన్న గోడలు కూలీ ప్రమాదాల సంతరించుకున్నాయని,జీవీఎంసీ కౌన్సిల్ లో ఈ విషయంపై చర్చించడం జరిగిందని జీవీఎంసీ కౌన్సిల్లో చర్చించి నూతన గడ్డ నిర్మాణానికి నిధులు రప్పించి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఈ నూతన గెడ్డ నిర్మాణంతో గెడ్డ ను ఆనుకుని ఉన్న ఇండ్లకు వర్షాకాలంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు.రానున్న రోజుల్లో వార్డును మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తామని గంకల కవిత అప్పారావు యాదవ్ పేర్కొన్నారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలపడం జరిగిందని మరియు కొన్ని నేరుగా సమీక్షించి సమస్య నెరవేర్చడం జరిగిందని అన్నారు.వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు.వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల పట్ల మహిళ కార్పొరేటర్ గా ముందుకు వచ్చి అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టి నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి పట్ల



గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో తొలి విమానం ల్యాండింగ్




* ఉత్తరాంధ్ర అభివృద్ధికి చారిత్రాత్మక మైలురాయి:
* కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో ఎయిర్ ఇండియా సహకారంతో తొలి విమానం విజయ వంతంగా ల్యాండ్ కావడం గర్వకారణమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్ట్‌లో తొలి ఫ్లైట్ దిగడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మా ణానికి 2016లోనే అప్పటి సివిల్ ఏవియేషన్ మంత్రి అశోక్ గజపతి రాజు అవసరమైన అను మతులు సాధించారని మంత్రి గుర్తు చేశారు. గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో ప్రాజె క్టును వేగవంతం చేశామని, డిసెంబర్ 2026కు లక్ష్యంగా పెట్టుకున్న పనులను ఆరు నెలలు ముందుగానే పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నా మని తెలిపారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో ఎల్ & టి, జి.ఎం.ఆర్ సంస్థలు, డీజీసీఏ అధికారులు కీలక పాత్ర పో షించారని ప్రశంసించారు. అలాగే భూములు త్యాగం చేసిన స్థానిక రైతాంగానికి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. వారి సహకారం మరువలేని దని పేర్కొన్నారు.భోగాపురం ఎయి ర్‌పోర్ట్ భవి ష్యత్తులో వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్‌గా అభి వృద్ధి చెందనుందని మంత్రి ధీమా వ్యక్తం చేశా రు. ఒకప్పుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌పై వచ్చిన విమర్శలకు భోగాపురమే సరైన సమాధానమని వ్యాఖ్యానించారు. ఈ ఎయిర్‌పోర్ట్‌తో ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల దిశ, దశ పూర్తిగా మారిపోతాయని చెప్పారు.
ఎయిర్‌పోర్ట్ ప్రారంభంతో టూరిజం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతా యని, విశాఖ రీజియన్ రోజురోజుకీ ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. నాలుగు నుంచి ఐదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అధికారిక ప్రారంభం జరగనున్నట్లు వెల్లడించారు.అన్ని సాంకేతిక, నియంత్రణ ప్రక్రియలు పూర్తయ్యాయని, విమానం ల్యాండ్ కావడం అంటే ఎయిర్‌పోర్ట్ పనులు దాదాపు పూర్తైనట్టేనని మంత్రి స్పష్టం చేశారు. ఒడిశా, రాయపూర్ ప్రాంతాల ప్రజలకు కూడా ఈ ఎయిర్‌పోర్ట్ ఉపయోగపడనుందని, అన్ని ప్రాంతాలకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.
భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది, దిశ, దశగా నిలవనుందని, యువతకు విస్తృతంగా ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు కల్పించనున్నదని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# నీరా ప్రాజెక్ట్ అమలు చేయాలి



వన సమారాధనలో ప్రభుత్వానికి గీత కులాల విజ్ఞప్తి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**నీరా ప్రాజెక్టును వెంటనే అమలు చేసి కొబ్బరి, తాటి రైతులు అలాగే గీత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించాలని ఏత సంక్షేమ సేవా సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు అంగటి రాము ప్రభుత్వాన్ని కోరారు. విశాఖపట్నంలో గీత కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన ఆత్మీయ సమ్మే ళనం కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధే లక్ష్యంగా నిర్వహించిన ఈ వన సమారాధనకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు గీత కులాలకు చెందినశెట్టి బలిజ, యాత, గౌడ, శ్రీ శయన, ఈడీగ వేలాది మంది పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ముందు భీమిలి నియోజకవర్గం లోని ఆనందపురం నుంచి ముడసర్లోవ వరకు సుమారు 25 కిలోమీటర్ల భారీ ర్యాలీ నిర్వ హించారు. బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో ప్రజలు భారీగా తరలివచ్చి వన సమారాధనకు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా అంగటి రాము మాట్లాడుతూ, గీత కులస్తులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు పింఛన్ విధానం అమలు చేయాలని, మత్స్యకారులకు వర్తిం పజేసిన విధంగా గీత కార్మికులకు కూడా ప్రమా ద బీమా కల్పించాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, శాశ్వత అంగవైకల్యం చెందితే రూ.5 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే వృత్తి విరా మ కాలంలో గీత కార్మికులకు జీవన భృతి కల్పించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గీత కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెల్లు బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన గీత కార్మికులను ప్రభుత్వం పూర్తి స్థాయిలో గుర్తించాలని కోరారు. ఆర్థిక, సామా జిక, రాజకీయ రంగాల్లో యాత, శ్రీ శయన, శెట్టి బలిజ, గౌడ, ఈడీగ కులాలకు తగిన ప్రా ధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విశాఖలో నిర్వహించిన వన సమారాధన ఆత్మీయ కల యిక ద్వారా గీత కులాల ఐక్యతను సమాజా నికి చాటడమే ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈడీగ సంఘం అధ్య క్షుడు ఈడీగ వేణుగోపాల్, రాష్ట్ర బీసీ సమా ఖ్య అధ్యక్షుడు గుబ్బల బాబ్జీ, గౌడ సంఘం నాయకుడు పామర్తి జయప్రకాశ్తో పాటు భీమిలి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి గీత కులానికి చెందిన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతపల్లి ఏఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు




* ఎంపీపీ కోరాబు అనుష దేవి
* గ్రామ సర్పంచ్ దూరియా లత

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4 :**-చింతపల్లి మండలం ఎంపీపీ కొరాబు అనూష దేవి చింతపల్లి గ్రామ సర్పంచ్ దూరియా పుష్పలత ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సరం పురస్కరించుకొని చింతపల్లి ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేసి పుష్ప గుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు , శాంతి భద్రత పర్యవేక్షణలో పోలీస్ శాఖ చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ2 చిందాడ జయలక్ష్మి కోఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి పాల్గొన్నారు

## దారేల బీటీ రోడ్డు మంజూరుకు జీసీసీ చైర్మన్ కు వినతి

* దారెల పంచాయతి సర్పంచ్ పాంగి పాండురంగస్వామి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 04.**ముంచంగిపుట్టు మండలంలోని దారెల పంచాయితీ దారేల నుండి కిలగడ వరకు అదేవిదంగా గన్నేడ జంక్షన్ నుండి వనభసింగి పంచాయతీ టోంగికోట వరకు బీటీ రోడ్డు మంజూరు చెయ్యాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించినట్లు దారేల పంచాయతీ సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. దారెల నుండి కిలగడ వరకు రోడ్డు పూర్తిగా పాడైందని ప్రస్తుతానికి కనీసం రెండు రోడ్లు నిర్మాణానానికి నిధులు మంజూరు చేయించాలని చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ను కోరగా త్వరలో రోడ్డు మంజూరు చేయిస్తానని జిసిసి చైర్మన్ హామీ ఇచ్చారని సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గడుతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెల్కమ్ వంగవీటి రాధ : ప్రియాంక దండి



**విశాఖ పెన్ పవర్ జనవరి 4:**కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాపుల ఆరాధ్య దైవం వంగవీటి రంగా కుమారుడు, వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారాన్న వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోందని, అది నిజమైతే సంతోషంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తామని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఒక ప్రకటన విడుదల చేసారు. వంగవీటి రంగా చివరి వరకు కాంగ్రెస్ పార్టులోనే ఉన్నారు, ఆయన ఆత్మ ఎప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటుంది, ఆయన కుమారుడు వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీ నుండే శాసనసభ్యుడిగా గెలుపొందారు, తరువాత వివిధ రాజకీయ పార్టీలు రాధను వాడుకున్నాయి తప్పా తగిన గౌరవం ఇవ్వలేదు, వంగవీటి కుటుంబం అనుబంధం కాంగ్రెస్ తోనే ముడిపడి ఉందని, ఆయన తిరిగి సొంత గూటికి వస్తే గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాం, పార్టీలో ఆయనకు తగిన గౌరవం కాంగ్రెస్ లో దక్కుతుంది, రాహుల్ గాంధీని ప్రధాని చేయడంలో రాధ కీలక పాత్ర పోషిస్తే రంగా ఆత్మ శాంతిస్తుంది, కాపులకు రాధ స్వయంగా న్యాయం చేయవచ్చు అని ప్రియాంక దండి అన్నారు, ఇప్పుడు వంగవీటి రాధ కాంగ్రెస్ పార్టీకి ఉంది, ఆయన వస్తే మనస్ఫూర్తిగా స్వాగతిస్తాం, కాపులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆమె గుర్తు చేసారు.

# అల్లూరి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా బుల్లిబాబు నియామకంపై హర్షం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 4:** అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బుల్లిబాబును రెండోసారి నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీలేరు, దుప్పులవాడ, దారకొండ, గుమ్మిరేవుల పంచాయతీల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బుల్లిబాబు నియామకం శుభపరిణామమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నియోజకవర్గ స్థాయిలో ఇన్‌చార్జిలను నియమించాలని అధిష్టానాన్ని కోరారు. ముఖ్యంగా వెనుకబడిన జీకే వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాలు కాంగ్రెస్‌కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నాయని, ఈ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఇన్‌చార్జిలను నియమించి పార్టీని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ విస్తృత స్థాయి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు, సీలేరు పంచాయతీ టౌన్ అధ్యక్షుడు వానపల్లి అప్పారావు, ఉపాధ్యక్షుడు మైలుపల్లి సత్తిబాబు, దుప్పులవాడ పంచాయతీ మాజీ సర్పంచ్ అల్లంగి రాజు, మండల అధ్యక్షుడు కిల్లో సొన్ను, దారకొండ పంచాయతీ అధ్యక్షుడు పోతురాజు మల్లు దొర, ఉపాధ్యక్షుడు శెట్టి చిన్నబ్బాయి, గుమ్మిరేవుల పంచాయతీ అధ్యక్షుడు పూజారి బాబురావు, ఉపాధ్యక్షుడు కొర్రా రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సీలేరులో విద్యార్థుల చిత్రలేఖన ప్రదర్శన

మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 4:**మత్తు పదార్థాల వల్ల కలిగే సామాజిక దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గత డిసెంబర్‌లో సీలేరు ఏపీ జెన్కో కళ్యాణ మండపంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ఎంపికైన ఉత్తమ చిత్రాలను ఆదివారం సీలేరు రామాలయం సమీపంలో ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. ఈ చిత్రలేఖన ప్రదర్శన ప్రజలకు ఆకట్టుకునేలా నిలిచింది.విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై సమాజంలో అవగాహన కల్పించడం, "నేటి బాలలే రేపటి పౌరులు" అనే భావనను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో స్థానికంగా ఉన్న ఐదు పాఠశాలలకు చెందిన సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పోటీల్లో ఏపిటిడబ్ల్యూ ఆర్ఎస్ విద్యార్థి ఎం. నరేంద్ర మొదటి బహుమతి (రూ.1500 నగదు), డీఏవీ స్కూల్ విద్యార్థిని ఎస్. మీనాక్షి రెండో బహుమతి (రూ.1000 నగదు), డీఏవీ స్కూల్ విద్యార్థిని ఎస్కే. నస్రీన్ సుల్తానా మూడో బహుమతి (రూ.500 నగదు) దక్కించుకున్నారు. నాలుగో బహుమతిని ఏపీడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కుయిలంగి లలిత, ఐదో బహుమతిని ఏపిటిడబ్ల్యూ ఆర్ఎస్ విద్యార్థి కె. సుశాంత్ కుమార్ సాధించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ జెన్కో డీఈ రాజేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, డా. అఖిల్ (ఎంఓ, డీఎం & హెచ్ఓ, పాడేరు), స్థానిక ఎస్ఐ యాసిన్, బిసిసెల్ కన్వీనర్ కారే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఏపీ ట్రైబల్ ఆశ్రమ పాఠశాల వార్డెన్ పసుపులేటి శకుంతల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# కుంబిరిపడలో శ్రీ పోతురాజు పండగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

- క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన ఒడిస్సా లమతపుట్టు జట్టు.
- టీడీపీ నాయకుడు చెండా బాపూజీ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 04.**మండలంలో గల మాకవరం పంచాయితీ, కుంబిరిపడలో శ్రీ పోతురాజు పండగ సందర్భంగా సర్పంచ్ వి గంగాధర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు టిడిపి నాయకుడు చెండా బాపూజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగాయని, ఒడిస్సా లంతపుట్ జట్టు విజేతగా నిలిచిందని, అరబీరు జట్టు టోర్నమెంట్లో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతకు ప్రైజ్ మనీ 15 వేల రూపాయలతో పాటు క్రికెట్ కప్ ను అందించామన్నారు. అదే విధంగా ద్వితీయ స్థానంలో నిలిచిన అరబీరు జట్టుకు 10 వేల రూపాయలు ప్రైజ్ మనీతో పాటు కప్ ను అందించినట్లు తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతగా ఏనుగురాయి జట్టు, రన్నర్ గా పనసపుట్టు జట్టు నిలిచినట్లు బాపూజీ పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని ఏనుగురాయి పంచాయతీ నడుమూరు, అలడాముల గ్రామాలలో స్టార్ యూత్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ లు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగరావు తెలిపారు. యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమాలలో టిడిపి ఎస్టీ సెల్ కార్యదర్శి గోల్లోరి రఘునాథ్, పంచాయితీ టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్, గ్రామ పెద్దలు చెండా దయనిది, బిసోయి రాంచందర్, కొర్ర రామరాజు, వంతల నాగేష్, బి రాంచందర్, పాంగి సురేష్, బిసోయి బిసానాథ్, గోల్లోరి వాసు, చందు, నాగేశ్వరరావు, ప్రహ్లాద్, పులందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మాయి



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** సింహాచల క్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మాయి దంపతులు ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.
ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో ఆలయ పర్యవేక్షణాధికారి కె. వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.
ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి, న్యాయమూర్తి దంపతులు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కోర్కెలు నెరవేర్చే శక్తి స్తంభంగా ప్రసిద్ధిగాంచిన ఈ కప్పస్తంభాన్ని దర్శించుకోవడం ప్రత్యేక విశేషంగా భావిస్తారు.
అనంతరం వారు గర్భాలయంలోకి ప్రవేశించి శ్రీస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మహిమలు, సింహాచల క్షేత్ర విశిష్టత, చారిత్రక ప్రాధాన్యతను న్యాయమూర్తి దంపతులకు వివరించారు.
దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ జ్యోతిర్మాయి దంపతులకు మంత్రపుష్పాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో వారిని ఘనంగా సత్కరించి, సింహాద్రి అప్పన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, అర్చకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. న్యాయమూర్తి దంపతుల దర్శనంతో ఆలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది.

# సింహాచలంలో వైభవంగా 'రాపత్తు' ఉత్సవం

**'త్రివిక్రమ' రూపంలో భక్తులను పరవశింపజేసిన అప్పన్న స్వామి**



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :**ఉత్తరాంధ్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో నిర్వహిస్తున్న వార్షిక 'రాపత్తు' ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన ఆదివారం నాడు, స్వామివారు 'త్రివిక్రమ అవతారం'లో భక్తులకు దర్శనమిచ్చి అపూర్వ ఆధ్యాత్మికానుభూతిని కలిగించారు. నిన్నటి వామనావతారానికి కొనసాగింపుగా, నేడు స్వామివారు మూడు లోకాలను కొలిచిన విరాట్ త్రివిక్రమ స్వరూపంలో దర్శనమివ్వడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బలి చక్రవర్తి అహంకారాన్ని అణచి ధర్మాన్ని ప్రతిష్ఠించిన త్రివిక్రముడి లీలను ప్రతిబింబించేలా అలంకరణలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు, ఏఈఓ కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు క్రమబద్ధంగా చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి. పి. రాజగోపాల్ మార్గదర్శకత్వంలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు తదితర అర్చక స్వాములు, ఉత్సవమూర్తి అయిన శ్రీ గోవిందరాజ స్వామి వారిని త్రివిక్రముడి రూపంలో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. స్వర్ణాభరణాలు, పుష్పాలంకరణ, వస్త్రాలంకారాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
ధూపదీప నైవేద్యాల అనంతరం స్వామివారికి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నాదాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఆలయం దివ్య నాదాలతో మార్మోగింది. అనంతరం స్వామివారి తిరువీధి ఉత్సవం క్షేత్ర మాడ వీధుల్లో వైభవంగా సాగింది. అలంకరించిన వాహనంపై స్వామివారి విహారం, భక్తుల కోలాటాలు, హారతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, త్రివిక్రమ రూపంలో దర్శనమిచ్చిన అప్పన్న స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, దేవస్థాన సిబ్బంది సమన్వయంతో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. రాబోయే రోజుల్లో కూడా రాపత్తు ఉత్సవాలు మరింత వైభవంగా కొనసాగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీనివాస్ ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం సంప్రదాయాలు, మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఆలయానికి విచ్చేసిన గౌరవ న్యాయమూర్తికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారి వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్ సాదరంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు నాదస్వర మేళతాళాల నడుమ వేదమంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి ప్రవేశం చేయించారు.
ఆలయ సంప్రదాయం ప్రకారం గౌరవ న్యాయమూర్తి స్వామివారి అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి మహిమ, క్షేత్ర ప్రాధాన్యత, శాస్త్రోక్త విశేషాలను వివరించారు.
దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ శ్రీనివాస్ కి శాస్త్రోక్తంగా వేద ఆశీర్వచనము అందజేశారు. తదుపరి దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో గౌరవ న్యాయమూర్తి గారిని ఘనంగా సత్కరించారు. దేవస్థానం ఈవో స్వామివారి ప్రసాదాలు మరియు చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, అధికారులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని భక్తిభావంతో నిర్వహించారు.


# దుడ్డుఖల్లు పంచాయతీలో గ్రామ ముస్తాబు కార్యక్రమం.

పంచాయతీలో ప్రతి గ్రామం శుభ్రంగా ఉంచడమే నా లక్ష్యం.సర్పంచ్ నిమ్మక నీలావతి.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 04 పెన్ పవర్.** అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్న దుడ్డుఖలు పంచాయితీ.కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల వ్యవధిలోనే పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతున్న స్థానిక సర్పంచ్ నిమ్మక నీలావతి.ఆధ్వర్యంలో సంక్రాంతి పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామ ముస్తాబు కార్యక్రమం ద్వారా గత రెండు రోజుల నుండి పంచాయతీలో పలు గ్రామాలను పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ మేరకు సర్పంచ్ నీలావతి మాట్లాడుతూ.గ్రామం చుట్టుపక్కల ఉన్నటువంటి చెత్తను మరియు పంచాయతీ కేంద్రమైన దుడ్డుఖలు గ్రామమధ్యలో పాడుబడిన ఇళ్లను కూల్చి గ్రామం మొత్తం సుందరంగా తీర్చిదిద్దుతున్నామని. కొత్తవలస గ్రామంలో డ్రైనేజీ నిల్వ ఉన్న ప్రదేశాన్ని జెసిపి ద్వారా శుభ్రంచేస్తూ ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి సదుపాయాలు చేసామన్నారు.అలాగే దొరజమ్ము,లోవలక్ష్మీపురం చింతలపాడు గ్రామాలలో కాలువల పూడిక తీత రోడ్డుకు ఇరువైపులా జంగిల్ తొలగించి శుభ్రం చేస్తూ గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని సర్పంచ్ అన్నారు.మన ఒంటిని ఇంటిని ఎలా అయితే శుభ్రం చేసుకుంటామో మన గ్రామ చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలను కూడా అంతే పరి శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అవగాహన కల్పిస్తూ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఎస్టీ మోర్చ నిమ్మక సింహాచలం.పంచాయతీ సెక్రెటరీ.రామకృష్ణ,వైసర్పంచు.గోల.రేవతి,వార్డ్ మెంబర్.బిడ్డిక సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానాన్ని ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ ఎ.హరి హరనాథ శర్మ దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి జస్టిస్ హరి హరనాథ శర్మకి ఆలయ సంప్రదాయానుసారం ఘన స్వాగతం లభించింది. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరనెబ ఏఈఓ కె. తిరుమలేశ్వరావు పర్యవేక్షణలో ఆలయ పర్యవేక్షణాధికారి కె.వెంకటేశ్వరరావు, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.
ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం న్యాయమూర్తి ఆలయ ప్రాంగణంలో ఉన్న కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే 'శక్తి స్తంభం'గా ప్రసిద్ధిగాంచిన ఈ స్తంభాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం స్వామివారి గర్భాలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు స్వామివారి వైశిష్ట్యం, క్షేత్ర మహాత్మ్యాన్ని న్యాయమూర్తికి వివరించారు.
దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు జస్టిస్ హరి హరనాథ శర్మకి మంత్రపుష్పాలతో వేద ఆశీర్వచనం అందజేశారు. తదుపరి ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రంతో గౌరవపూర్వకంగా సత్కరించి, సింహాద్రి అప్పన్న ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గూడెం కొత్త వీధిలో 5న గ్రామ సభకు ఆహ్వానాలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 4:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఈ నెల 5వ తేదీ సోమవారం నిర్వహించనున్న గ్రామ సభను విజయవంతం చేయడానికి అధికారులు సన్నాహాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గూడెం కొత్త వీధి పంచాయతీ సెక్రటరీ, డిప్యూటీ ఎంపీడీవో కిట్లంగి బాలకృష్ణ గ్రామ సభకు హాజరుకావాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులకు స్వయంగా ఆహ్వాన పత్రాలు (నోటీసులు) అందజేశారు.గ్రామ సభకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తప్పనిసరిగా హాజరై గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించాలన్న ఉద్దేశంతో ఈ ఆహ్వానాలు అందజేశామని తెలిపారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, పేసా సభ్యులు గొర్లే వీర వెంకట్‌ను కలిసి గ్రామ సభకు రావాలని కోరుతూ అధికారిక లేఖను అందజేశారు.గ్రామ సభలో పంచాయతీ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చ జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

# సింహగిరిపై నిత్య వైభవం

* అంగరంగ వైభవంగా శ్రీ స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవం



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రాలకు ఆధ్యాత్మిక కిరీటంగా విరాజిల్లుతున్న సింహాచల గిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి నిత్య దివ్య కల్యాణ మహోత్సవం నేడు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైదిక వైభవంతో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరావు పర్యవేక్షణలో, ఆలయ అర్చక స్వాములు పాంచరాత్రాగమ శాస్త్ర విధానాన్ని అనుసరించి, వేద మంత్రోచ్ఛారణల నడుమ ఈ పవిత్ర మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

నిత్య ఆర్జిత సేవలలో అత్యంత ప్రముఖమైన ఈ కల్యాణాన్ని దర్శించుకునేందుకు భక్తులు విశేష సంఖ్యలో సింహగిరికి తరలివచ్చి, ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.

కల్యాణ మండపం వేద మంత్రాల పఠనంతో మార్మోగుతుండగా, శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తిని ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో సహా దివ్యంగా అధిష్ఠింపజేశారు. అంకురార్పణ అనంతరం భక్తుల గోత్ర నామాలతో సంకల్పం చేసి, విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కల్యాణ కార్యక్రమానికి శుభారంభం పలికారు. శుభప్రదమైన ఘట్టంలో భాగంగా స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.

అనంతరం మంగళ వాయిద్యాల నడుమ జీలకర్రబెల్లం (మధుపర్కం) సమర్పణతో మాంగళ్యధారణ ప్రక్రియను అర్చక స్వాములు అద్భుతంగా నిర్వహించగా, ఆ దృశ్యం భక్తులను పరవశింపజేసింది. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ తలంబ్రాల కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరిపించారు. స్వామి, అమ్మవార్ల దివ్య మూర్తుల నుండి తలంబ్రాలు స్వీకరించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనందోత్సాహాలతో దర్శనం చేసుకున్నారు. కల్యాణ మహోత్సవం అనంతరం స్వామివారికి మంత్రపుష్పం సమర్పించి, సర్వ శుభాలను కోరుతూ మంగళాశాసనాలు పలికారు.

ఈ నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి అనుగ్రహ సూచకంగా శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేయడంతో పాటు అంతరాలయ దర్శన భాగ్యం కల్పించారు.

ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి మాట్లాడుతూ నిత్య కల్యాణంలో పాల్గొన్న భక్తులు శ్రీ స్వామివారి దివ్య కృపతో సకల ఐశ్వర్యాలు, సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు పొందాలని, వారి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి నిత్య ఆర్జిత సేవలను భక్తులు విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు.

## కురసాల కన్నబాబుని కలిసిన వైఎస్సీపీ నాయకులు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 4 :** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న కురసాల కన్నబాబు ని వైఎస్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువ కప్పి, చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం నాయకులు గండి రవి, విశాఖ జిల్లా వైఎస్సీపీ స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ, డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్, లెక్కల శ్రీను, సిరపరపు వాసు (వైస్ సర్పంచ్), యడ్ల నాయుడు పాల్గొన్నారు.

అలాగే మండల వారీగా అధ్యక్షులు ఎస్‌బీఎం కరక రాము, గురి శ్రీను, సింగంపల్లి అనీ, అంగటి శంకర్, కె. త్రినాథ్, సైదు శ్రీను తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేయడంలో కురసాల కన్నబాబు నాయకత్వం కీలకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, పార్టీ అభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. కురసాల కన్నబాబు మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితోనే వైఎస్సీపీ ప్రజల్లో బలమైన స్థానాన్ని సంపాదించిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఐక్యతతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా నిర్వహించబడింది.

## భారతి విద్యానికేతన్ లో సంక్రాంతి సంబరాలు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 4:** సంక్రాంతి సంబరాలు సందడిగా మారిన భారతి విద్యానికేతన్ ప్రాంగణం.ఆదివారంఆరిలోవ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంస్థ అధినేత ఎం.వి రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమలతో సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థి దశ నుండే వారికి తెలియజేయాలనీ విద్యార్థులు ఆటపాటలు భోగిమంటలు కోలాటం ఆటలతో అలరించారని, ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ వేషధారణలతో ముఖ్యంగా రైతు యొక్క గొప్పతనము వ్యవసాయ ప్రాముఖ్యతను వివరించడం ఆకర్షణగా నిలిచిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఏ రమేష్ బాబు, బి చంద్రమౌళి ,రాజు, సంస్థ వైస్ ప్రిన్సిపాల్ అఖిల, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు

**సింహాచలం, పెన్ పవర్, జనవరి 4 :** విశాఖపట్నం జిల్లా పర్యటనలో భాగంగా పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆదివారం సింహాచల క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రముఖ క్షేత్రమైన శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన పార్లమెంట్ సభ్యులతో కూడిన ఈ కమిటీకి ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.

ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, వాడ్రేవు రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు నాదస్వర వాయిద్యాలు, వేదమంత్రాల మధ్య ప్రోటోకాల్ ప్రకారం కమిటీ సభ్యులను ఆలయ ప్రాంగణంలో స్వాగతించారు. ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి కమిటీ సభ్యులు ముందుగా స్వామివారి కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు.

అనంతరం గర్భాలయంలోని శ్రీ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆస్థాన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ పర్యటనలో కింది పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. శ్రీ భరత్ భాయ్ సుతారియా (ధర్మపత్ని సమేతంగా), శ్రీ యోర్సుమన్ సింగ్ (ధర్మపత్ని సమేతంగా) డాక్టర్ కె. లక్ష్మణ్ (ధర్మపత్ని సమేతంగా), నరహరి అమీన్, ఖజేర్ ముము సిడి, బలభద్ర మాఝీ, దామోధర్, అగర్వాల్, దీపక్ శిష్ పార్మెర్, కాపిల్ జీ ఠాకూర్, సుభాషిష్ ఖుంటి, కౌశలేంద్ర కుమార్, సుదామ ప్రసాద్, ఉమ్మెద్ రామ్ బెనివాల్. ఎంపీలతో పాటు వారి కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులు, భద్రతా సిబ్బంది కూడా



ఈ పర్యటనలో పాల్గొన్నారు.

దర్శన సమయంలో ఎటువంటి అవాంతరాలు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత కమిటీ సభ్యులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం స్వామివారి జ్ఞాపికతో పాటు పవిత్ర ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం తరపున నియమించబడిన నోడల్ అధికారులు, ప్రోటోకాల్ విభాగం అధికారులు, కోన్కర్ ప్రతినిధులు పాల్గొని భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించారు.

## ట్రూ అప్ చార్జీల భారం ప్రజలపై కాదు.. ప్రభుత్వమే భరిస్తుంది



### విద్యుత్ రంగంలో సంస్కరణలకు మళ్లీ శ్రీకారం
### పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 4 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం, గోపాలపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, 20192024 కాలానికి సంబంధించిన ట్రూ అప్ చార్జీల భారాన్ని వినియోగదారులపై మోపకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని చారిత్రాత్మకంగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు గణబాబు తెలిపారు.

విద్యుత్ రంగం రాజకీయ అస్త్రం కాదని, ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడిన కీలక మౌలిక రంగమని స్పష్టం చేశారు. గత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో తీసుకున్న అవివేకపూరిత నిర్ణయాల వల్ల రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ తీవ్ర ఆర్థిక ఒత్తిడికి లోనైందని ఆయన విమర్శించారు. గత పాలనపై విమర్శలు గత ఐదేళ్లలో విద్యుత్ ఛార్జీలు తొమ్మిది సార్లు పెంచారని, ప్రమాణ స్వీకార సమయంలో ఛార్జీలు తగ్గిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ హామీని నిలబెట్టుకోలేదని గణబాబు ఆరోపించారు.

ఈ కాలంలో విద్యుత్ శాఖపై సుమారు రూ.32 వేల కోట్ల అప్పులు మిగిల్చి, ఆ భారాన్ని ప్రజలపై మోపారని అన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి, కమిషన్ల కక్కుర్తి కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు.

చంద్రబాబు హయాంలో సంస్కరణల నేపథ్యం

విద్యుత్ రంగంలో సంస్కరణలకు 1999లోనే శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుందని గణబాబు గుర్తుచేశారు. అప్పుడే రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసి, రంగాన్ని వ్యవస్థీకరించడం వల్ల రాష్ట్రం పవర్ కట్ స్టేట్ నుంచి పవర్ సర్ప్లస్ స్టేట్‌గా మారిందన్నారు.

తెలుగుదేశం, ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎప్పుడూ విద్యుత్ కొరతను ఎదుర్కోలేదని తెలిపారు. ట్రూ అప్ చార్జీలపై కీలక నిర్ణయం. 201924 కాలానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ రూ.4,498 కోట్ల ట్రూ అప్ చార్జీల వసూలుకు అనుమతి కోరినప్పటికీ, ప్రజలపై భారం వేయకుండా ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని గణబాబు అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో ప్రవేశపెట్టిన ట్రూ డౌన్ విధానం వల్లే ప్రస్తుతం యూనిట్‌కు 13 పైసల తగ్గింపు సాధ్యమైందని వివరించారు. ఖర్చు తగ్గింపు, రైతులకు లబ్ధి, విద్యుత్ కొనుగోళ్లలో గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఖర్చు తగ్గించిందని తెలిపారు.

గతంలో యూనిట్‌కు రూ.5.19కి విద్యుత్ కొనుగోలు చేయగా, ఇప్పుడు రూ.4.70కే కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అక్వా రైతులకు యూనిట్‌కు రూ.3.50గా ఉన్న ధరను రూ.1.50 తగ్గించినట్లు చెప్పారు.

పునరుత్పాదక విద్యుత్‌పై దృష్టి భవిష్యత్తులో విద్యుత్ భారాన్ని మరింత తగ్గించేందుకు ప్రభుత్వం రెన్యూవబుల్ ఎనర్జీపై ప్రత్యేక దృష్టి సారించిందని గణబాబు తెలిపారు. సోలార్, పవన విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, ఎస్సీఎస్టీ వర్గాలకు ఉచిత సోలార్ రూఫ్‌టాప్‌లు, బీసీ వర్గాలకు రూ.20వేలు సబ్సిడీతో సోలార్ యూనిట్లు అందించే కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.

దీర్ఘకాల ప్రయోజనాల దిశగా ప్రజాహితమే లక్ష్యంగా తీసుకుంటున్న సంస్కరణల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, దూరదృష్టి కీలకంగా మారిందని నేతలు అభిప్రాయపడ్డారు. గత 17 నెలల్లో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రానికి దీర్ఘకాల ప్రయోజనం చేకూరుస్తాయని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజలకు వివరించేందుకే ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు గణబాబు వెల్లడించారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి

సుజాతనగర్ వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 4 :** గ్రేటర్ నగరంలో పెరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి వాహనదారు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ సురేష్ పిలుపునిచ్చారు. సుజాతనగర్ జంక్షన్ వద్ద నిర్వహించిన వాహనదారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రాణ భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలు రూపొందించబడ్డాయని, వాటిని పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన ముఖ్య నియమాలను సీఐ వివరించారు.

ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాద సమయంలో హెల్మెట్ ప్రాణరక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. అలాగే వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించిన సీఐ, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులను గమనిస్తూ ప్రయాణిస్తే ప్రమాదాలను సుమారు 90 శాతం వరకు నివారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా బిఆర్టిఎస్ మధ్య రోడ్డులో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, భారీ వాహనాలకు పూర్తిగా నిషేధం ఉన్నందున వాహనదారులు ఆ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పలువురు వాహనదారులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ లేకుండా, సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు, భవిష్యత్తులో నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంక్షేమంఅభివృద్ధితో ప్రజల నమ్మకం గెలుచుకుంటున్న కూటమి ప్రభుత్వం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 4:**రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ప్రజా హిత పాలన అందిస్తోందని జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి అన్నారు. శనివారం జీకే వీధి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పెన్షన్ల పెంపుతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకాన్ని విస్తరించడం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కలుగుతోందని, పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళల సాధికారతే లక్ష్యంగా శ్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మహిళలకు ఆర్థిక ఊరటనిస్తున్నాయని చెప్పారు. పేదల ఆకలి తీర్చేందుకు కేవలం ఐదు రూపాయలకే భోజనం అందించే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ప్రభుత్వం ప్రజల పక్షపాతాన్ని చాటుతోందని వ్యాఖ్యానించారు.



అలాగే రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి మండల తెలుగుదేశం పార్టీ కోశాధికారి తగ్గి శ్రీరాములు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర, మాజీ జిల్లా టీడీపీ కార్యదర్శి ముక్కలి మహేష్, టీడీపీ నాయకులు సలిమితి బాపూజీతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కందులగాది గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా రెండు ట్యాంకులు నిర్మాణం

* గ్రామ సర్పంచ్ కృషికి గ్రామస్తులు హర్షం

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4 :**చింతపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కందులగాది గ్రామంలో మంచినీటి కష్టాలకు మోక్షం లభించింది గత ప్రభుత్వ హయాంలో జలజీవన్ మిషన్ పథకం కింద 2023 24 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన 22 లక్షల నిధులతో చేపట్టిన రెండు భారీ మంచినీటి ట్యాంకులు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది మేజర్ పంచాయతీ సర్పంచ్ దూరియా పుష్ప లత ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోరాబు అనూష దేవి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా ఏకతాటిపై రావడం విశేషం తమ గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించేందుకు గ్రామ సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు గ్రామస్తులు కొనియాడారు మంచినీటి కోసం గతంలో మైళ్ళు దూరం ప్రయాణించి ఎన్నో ఇబ్బందులు పడేవాళ్ళమని ఆవేద వ్యక్తం చేశారు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నిరంతర పర్యవేక్షణ చేసి నిధులు మంజూరు చేయడం జరిగింది ఈ ప్రాజెక్టు పూర్తయితే గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీటీసీ చిందాడ జయలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వలి, కూటమి నాయకులు లక్కోజు నాగభూషణం, వైఎస్ఆర్సిపి నాయకులు, జల్లి సుధాకర్ సాగిన గంగన్న పడాల్ భూసరి కృష్ణ వార్డు నెంబరు చిట్టిబాబు పీసా



కమిటీ సభ్యులు మోహన్, మాజీ వాలంటరీ పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులు -పిల్లలతో మాట్లాడండి,మార్పులను గమనించండి, ప్రేమతో దారి చూపండి




- మాదకద్రవ్యాలు ప్రాణాలు దోచుకుంటాయి జీవితం అమూల్యం - దాన్ని కాపాడండి
- దేశంలో మత్తుకు బానిసలు 10 నుండి17 వయస్సు వారు 30 లక్షలు
- శంఖబ్రత భాగ్చి పోలీస్ కమిషనర్

**విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 4:**భారతదేశంలో ప్రభుత్వ గణాంకాలు ద్వారా మందుకు బానిసలు అవుతున్న 10 నుండి 17 సంవత్సరాల వయసుగల పిల్లలు 30 లక్షలు కాగా 17 నుండి 75 వయస్సు గలవారు మందు వ్యసనాలకు 13 కోట్ల, లక్ష 16 వేలమంది బానిసలు అవుతున్నారని,విశాఖ మారియ మాక్స్ మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరిలోవ లో నిర్వహించిన మదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ ప్రజా సమావేశానికి నగర పోలీస్ కమిషనర్ శంఠబ్రత భాగ్చి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలు పట్ల మక్కువ చూపుతూ వాటికి బానిసలు అవుతున్నారు. ఆరోగ్యపరంగా వీరు లివర్ క్యాన్సర్ బారినపడడం లేదా అవయవాలు పాడై అర్ధాంతరంగా చనిపోతున్నారని, డ్రగ్స్ అంటే గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలే కాకుండా ఫెవికాల్, పెట్రోల్,డీజిల్,గమ్ పీల్చడం ద్వారా మత్తుకు బానిసలు అవుతున్నారని ఆయన అన్నారు.మత్తు వ్యసనాలకు బానిసలైన వారు స్నేహితులు చెప్పితే వారు చెప్పినది శ్రద్ధగా విని ఉల్లాసంగా ప్రారంభమైన ఈ అలవాటుకు శరీరం కూడా మత్తుకు బానిస అవుతుంది, అప్పుడు అతని ప్రవర్తనలో మార్పు వచ్చి డ్రగ్స్ కోసం డబ్బు అవసరం కాబట్టి దొంగతనంతో మొదలై హత్య రత్నాలు,మెడలో బంగారం దొంగిలించడం,జైలు పాలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ప్రభుత్వం కూడా డ్రగ్స్ విషయంలో కఠిన చర్యలు చేపడుతుందని చేపట్టిందని డ్రగ్స్ విషయంలో పెట్టుబడిన కలిగి ఉన్న 20 సంవత్సరాలు వరకు జైలు శిక్ష విధిస్తూ చట్ట సవరణలు చేస్తూ శిక్షలు మరింత కట్టినతరం చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించదవడం ఆసక్తిని రేకెత్తించింది.

మాదకద్రవ్యాలు వ్యతిరేక అవగాహన ర్యాలీ, ప్రజా సమావేశం ఆదివారం ఆరిలోవ కాలనీ చివరి బస్ స్టాప్ వద్ద నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ దుర్గ బజార్ టిఐసి పాయింట్ ముస్తఫా కాలనీ అంబేద్కర్ నగర్ బాలాజీ నగర్ తోటగరవు మీదుగా సుమారు వెయ్యి మందితో ప్రారంభమైన ర్యాలీలోయువతి యువకులు, విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు, ఈ ర్యాలీలో నార్కోటిక్స్ కంట్రోల్ ఆజాది ఫ్రమ్ డ్రగ్స్ సి ఎస్ టు లైఫ్ నోట్ టు డ్రగ్స్ పేరుతో మానస హెల్ప్ లైన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో రాజన్ కుమార్ సూపరింటెంట్ మార్కోటిక్ కంట్రోల్ బ్యూరో విశాఖపట్నం జోనల్ యూనిట్, సిస్టర్ సాంద్రీనా, ప్రవీణ్షియల్ అధ్యక్షురాలు సెయింట్ ఆన్స్ సొసైటీ విశాఖపట్నం, సిహెచ్ మల్లేశ్వరరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆరిలోవ, ఐ ఎం అహ్మద్, ప్రముఖ న్యాయవాది సామాజిక కార్యకర్త, ఒమ్మి సన్యాసిరావు మాజీ కార్పొరేటర్. పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి నిర్మల మ్యాథ్యూ వీఎంఎంఏసీఎస్. ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీ యొక్క ప్రధాను ఉద్దేశం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు గురించి యువతకు కుటుంబాలకు మరియు సమాజంలో అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన మాదకద్రవ్యా రహిత సమాజాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సంప్రదాయ నృత్య మహోత్సవానికి

**విశాఖ వేదిక కళలకు పుట్టినిల్లు వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 04 :**కళలకు పుట్టినిల్లు విశాఖ అని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. విశా ఖ బీచ్ రోడ్‌లోని ఎంజీఎం లాన్1లో నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ డాన్స్ కాంగ్రెస్2026 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సా మూహిక కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్ర నా ట్య ప్రదర్శనలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ, విశాఖ నుంచి అనేక మంది కళాకారులు తమ కళా ప్రతిభతో దేశ విదేశాల్లో పేరు ప్రతిష్టలు సాధిస్తు న్నారని పేర్కొన్నారు. కళాకారులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,వి ఎం ఆర్ డి ఎ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.కళాకారుల ప్రదర్శనల కోసం సెంట్రల్ పార్క్‌లో ఓపెన్ ఆడిటోరియాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని, దాన్ని కళాకారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సుమారు 800 మంది నృత్య కళాకారులు తమ అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ అధ్యక్షుడు విక్రమ్ కుమార్ గౌడ్, ఐటిడిసి చైర్మన్ కె.వి. సత్యనారాయణ, టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, కార్పొరేటర్ ఉషశ్రీతో పాటు పలువురు నృత్య గురువులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం నృత్య కళాకారులు మరియు గురు వులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

# నీరు,ఉపాధి,పరిశ్రమలే రాయలసీమ డిక్లరేషన్ లక్ష్యం

- రాయలసీమకు నీటి భద్రత చంద్రబాబు నాయుడి చరిత్ర ఆరేటి మహేష్ బాబు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 4 :**రాయలసీమ అభివృద్ధి, ముఖ్యంగా నీటి భద్రత విషయంలో తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన దృష్టి, చిత్తశుద్ధి ఉన్నాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు స్పష్టం చేశారు. రాయలసీమ డిక్లరేషన్ అమలుకు తెలుగుదేశం పార్టీ పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆధారంగా చేసుకుని వైఎస్సార్ సీపీ నేతలు చంద్రబాబు నాయుడు పై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయ దుష్ప్రచారమే నని ఆయన ఖండించారు. రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని చంద్రబాబు నాయుడు గారు తెలంగాణ కోసం ఆపేశారన్న ప్రచారానికి ఎలాం టి వాస్తవాధారం లేదని స్పష్టం చేశారు.కృష్ణ నది అంతర్రాష్ట్ర నది కావడంతో, లిఫ్ట్ ఇరిగేషన్ వం టి పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలంటే కృష్ణా ట్రిబ్యున ల్ అవార్డు, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, పర్యా వరణ క్లియరెన్సులు తప్పనిసరిగా అవసరమని ఆరేటి మహేష్ బాబు గుర్తు చేశారు. ఈ చట్టప రమైన, సాంకేతిక అంశాలను పక్కనపెట్టి రాజకీ య లాభం కోసం చంద్రబాబు నాయుడు గారిపై నిందలు మోపడం బాధాకరమని అన్నారు.

రాయలసీమకు నీరు తీసుకొచ్చిన నాయకుడిగా చంద్రబాబు నాయుడు గారి పాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఆయన చెప్పారు. గోదావరి, కృష్ణ నదుల అనుసంధానంతో పట్టిసీమ ప్రాజెక్ట్ ను రికార్డు సమయంలో పూర్తి చేసి, కృష్ణ బేసిన్ కు నీటిని తరలించి, ఆ నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు అందించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని పేర్కొన్నారు. ఇది రాజకీయ ప్రకటన కాదని, రైతులు, సాగుభూములు, నిం డిన రిజర్వాయర్లు దీనికి సాక్ష్యాలని తెలిపారు.

రాయలసీమ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, రైతులు, యువత, మహిళలు, పరిశ్రమల ప్రతినిధులతో విస్తృతంగా సంప్రదిం పులు జరిపిన అనంతరం నారా లోకేష్ కృషితో రాయలసీమ డిక్లరేషన్ రూపుదిద్దుకుందని చె ప్పారు. ఇది కేవలం నినాదం కాదని, నీరు, ఉపా ధి, పరిశ్రమలు, మౌలిక వసతులపై స్పష్టమైన కార్యాచరణ పథకమని వివరించారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రాయలసీమ కు సంబంధించిన అనేక కీలక ప్రాజెక్టులు నిలిచి పోయాయని, నీటి సమస్యల పరిష్కారానికి బదులుగా రాజకీయ ఆరోపణలకే పరిమితమ య్యారని ఆరేటి మహేష్ బాబు విమర్శించారు. ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నేడు చంద్రబాబు నాయుడు గారిపై తప్పుడు ఆరో పణలు చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం కూట మి ప్రభుత్వం రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని లక్ష్యం గా పెట్టుకుని, ముఖ్యంగా రాయలసీమకు నీరు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో బాధ్యతాయుతంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. రాయలసీమకు నీరు తీసు కొచ్చిన చరిత్రను, ఆ ప్రాంత భవిష్యత్తుకు స్పష్ట మైన రోడ్‌మ్యాప్ ఇచ్చిన సత్యాన్ని ఎలాంటి రాజకీయ దుష్ప్రచారమూ మార్చలేదని తెలు గుదేశం పార్టీ స్పష్టం చేస్తోందని ఆయన అన్నారు.

# ప్రజా ప్రతినిధులుగా వివిధ రంగాలలో ఎదగడం ఆనందదాయకం

- 1988- 89 విద్యా సంవత్సరంలో జడ్పీహెచ్ పాఠశాలలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 4 :** చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988 - 89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన సహచర మిత్రులు గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ పరపతి సంఘం సహకార బ్యాంక్ చైర్మన్ గా నియమితులు కాగా, షేక్ నూర్ సాహెబ్ చింతపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ మిత్రులంతా ఆంధ్ర కాశ్మీర్ లంబసింగిలో ఒకరినొకరు కలుసుకోవడం జరిగింది ఈ క్రమంలో వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా వ్యవసాయ పరపతి సంఘం సహకార బ్యాంకు చైర్మన్ అబ్బాయి నాయుడు, చింతపల్లి ఉప సర్పంచ్ నూర్ సాహెబ్ లను సహచర మిత్రులు దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కార గ్రహీతలు మాట్లాడుతూ 1988- 89 లో కలసి విద్యను అభ్యసించిన మనమంతా ఎక్కడెక్కడో స్థిరపడినప్పటికీ, ఆనాటి మిత్రులందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చేందుకు అందరి మొబైల్ నంబర్లు సేకరించి గ్రూపు ఏర్పాటు చేసి ఒకరికొకరం నాటి స్నేహాన్ని కొనసాగించేలా కృషిచేసిన మిత్రుడు కాసిం వలీ అభినందనీయుడన్నారు. ఆయన చొరవ వలననే 35 ఏళ్ల అనంతరం గత ఏడాది ఫిబ్రవరి 9న గెట్ టుగెదర్ అనే కార్యక్రమం ద్వారా అందరం కలవడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో ప్రతి ఏటా కనీసం ఒక్కసారైనా అందరం కలిసే అవకాశం కల్పించుకోవాలని ఆశించడం శుభ పరిణామం అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా అందరం కలవడమే గాక మంచి చెడ్డలు పంచుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరాబు శాంతి ప్రసాద్, సొంటేన సావిత్రి, ఆకిరి లక్ష్మి, మాదా బత్తుల రమణకుమారి, పెద్దాడ రాజబాబు, నున్న నూక శ్రీనివాస్, కంకిపాటి వెంకటరమణ తదితరులు హాజరయ్యారు.

# రాజవరం - పొదలాడ అభివృద్ధి పనులకు శ్రీకారం

- 3.90 కోట్ల రూపాయలతో రోడ్డు అభివృద్ధి పనులు
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ సమర్థవంతంగా పనిచేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం రూ.3.90 కోట్ల రాష్ట్ర హైవే ప్లాన్ నిధులతో నిర్మించనున్న రాజవరం పొదాలాడ రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాలతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి కూడా అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బొబ్బర్లంక వద్దిపర్రు రహదారి గుంతలతో అధ్వాన్నంగా మారిన నేపథ్యంలో మరమ్మతుల కోసం రూ.70 లక్షలుమంజూరయ్యాయని, జీవో రావాల్సి ఉందని తెలిపారు. అయినప్పటికీ కాంట్రాక్టర్‌ను స్వయంగా కోరడంతో సంక్రాంతి లోపు మరమ్మతులు ప్రారంభించారని చెప్పారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ రహదారిని వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని, అందుకోసం రూ.35 కోట్ల సెంట్రల్ రోడ్ ఫండ్ నిధుల మంజూరుకు ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలో అనుమతి వచ్చే అవకాశం ఉందన్నారు.

అలాగే ఆత్రేయపురం ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ఈ నెల 11, 12, 13 తేదీల్లో నిర్వహించనున్న ఆత్రేయపురం ఉత్సవాలు, డ్రాగన్ పడవ పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసం పూడి రామకృష్ణంరాజు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముద్దునూరు వెంకటరాజు, కాయల జగన్నాథరావు, మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి 16వ వధూవరుల పరిచయ వేదిక...

**ఉత్సాహ వేడుక...**




**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలో కోనసీమ బ్రాహ్మణ, పురోహిత, అర్చక సంఘాల ఆహ్వానం తో ఆదివారం బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహించారు. హైదరాబాదు కు చెందిన వైష్ణవి కేటరర్స్ ఎల్.ఎల్.పి. ఆధ్వర్యంలో జరిపిన బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక ఉత్సాహంగా సాగింది. దీనికి పట్టణంలోని ఏఎస్ ఎన్ కళాశాల వేదిక అయ్యింది. వైష్ణవి కేటరర్స్ ఎల్.ఎల్.పి. ప్రసాద్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 15 రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వధూవరులు పరిచయ వేదిక కు నిర్వహించామని అమలాపురం లో 16వ బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక నిర్వహించడం జరిగిందని వైష్ణవి కేటరర్స్ అధినేత ప్రసాద్ తెలిపారు. సామాజిక సేవా దృక్పథం తో ఈ పరిచయ వేదికలను నిర్వహిస్తున్నామని ఇందు పాల్గొన్న వధూవరుల తల్లి దండ్రులకు వధూవరుల వివరాలతో ఉన్న బుక్ లెట్ ను అందచేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వెయ్యి మంది పైగా వధూవరులు వారికి సంబంధించిన తల్లి దండ్రులు, బంధువులు, మిత్రులు స్నేహితులతో ఈ వేదిక సందడిగా మారింది. ఇందులో ఉల్లాసంగా ఉత్సాహంగా వారు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ వధూవరుల పరిచయవేదికకు విశేషమైన స్పందన లభించిందని నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. అనంతరం పరిచయ వేదిక ఏర్పాటు కు కృషిచేసిన బ్రాహ్మణ నాయకులను, ఎమ్.ఐ.సి. లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వైష్ణవి కేటరర్స్ వారు భోజనవతిని ఏర్పాటు చేసారు. ఈ బ్రాహ్మణ, పురోహిత, అర్చక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**గాజువాక: పెన్ పవర్ , జనవరి 04:** పేద వర్గాలకు ఎన్టీఆర్ వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం చేరువ చేసిందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.పాత గాజువాక సన్ రైజ్ పిల్లల ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పిపిపి విధానాన్ని కొందరు కావాలనే వ్యతిరేకిస్తున్నారని దాని విలువ తెలుసుకోలేకపోతున్నారని చెప్పారు.ప్రభుత్వ పరంగా సేవలందిస్తూనే ప్రైవేటు సంస్థలను ప్రోత్సాహించడశీ ద్వారా పేదలకు ఖరీదైన వైద్యం అందుబాటులోకి వస్తుంది అన్నారు.చిన్న పిల్లలకు వైద్యం,సంరక్షణ విషయంలో ఆసుపత్రి అందిస్తున్న సేవలు గొప్పవని కొనియాడారు.మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి.తిరుపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ శంకు గణేష్,నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 8న గన్నవరం లో జరిగే మహాసభను జయప్రదం చేయండి సీపీఐ



**కూనవరం,పెన్ పవర్,జనవరి 4.**భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 8న ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో జరిగే శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ డివిజన్ కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం కూనవరంలోని పార్టీ కార్యాలయంలో గన్నవరం ఎంపిటిసి కంతేటి రాజు అధ్యక్షతన జరిగిన డివిజన్ కౌన్సిల్ సమావేశంలో ముంపు మండలాల డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ గుజ్జా మోహన్ రావు మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దశాబ్దాల తరబడి ఎన్నో భూపోరాటాలు చేసి వందలాది ఎకరాలను పేద గిరిజనులకు పంచిపెట్టిన ఘనత భారత కమ్యూనిస్ట్ పార్టీదని అలాంటి పార్టీ శత జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు తరలిరావాలని జయప్రదం చేయాలని కోరారు.ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య,జాతీయ కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరవుతారని అన్నారు.అంతేకాకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కట్ ఆఫ్ డేటు 10-10-2022 గా నిర్ణయించడం వల్ల 18 ఏళ్ల నుండిన చాలామంది నిర్వాసితులు నష్టపోతున్నారని,ఏ రోజు ప్యాకేజీ ఇచ్చి తరలిస్తున్నారో ఆరోజు వరకు 18 ఏళ్లు నిండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కూనవరం మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు,రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ మహిళ సంఘం అధ్యక్షులు దుర్గ,జుత్తుక సూర్యచంద్రరావు,ఎటపాక కార్యదర్శి ఎలిశాల నాగరాజు, విఆర్ పురం కార్యదర్శి కర్నాటి ఏసు,చింతూరు కార్యదర్శి తుర్రం మురళి,సహాయ కార్యదర్శి ఎస్.కె రంజాన్, రమణ,సూరం వెంకటేశ్వర్లు, బుడిపిటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భవిత స్కూల్ లో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, బొండా జగన్నాథం**



**గాజువాక పెన్ పవర్, జనవరి 04:**జీవీఎంసీ 87వ వార్డు పరిధి భవిత స్కూల్ లో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఎదురు గోవింద్ మరియు బంధుమిత్రుల సహకారంతో భవిత స్కూల్లో చదువుతున్న మానసిక వైకల్యం కలిగిన విద్యార్థులకు ఏడాదిలో ఒకరోజు ఒక పూట భోజనం మరియు వారి తల్లిదండ్రులకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేయడం ఒక మంచి కార్యక్రమం అని, ఈ కార్యక్రమం గత ఐదు సంవత్సరముల నుండి నిర్వహిస్తున్నారని. ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం వల్ల పిల్లలు యొక్క తల్లిదండ్రులు ఆనంద వ్యక్తం చేశారు.అనంతరం స్కూల్ ప్రాంగణంలో పిల్లలతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన వారికి ధన్యవాదములు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కడుపుట్ల శ్రీను, ఈ. అప్పలరాజు, బి. రవి, వై. కొండబాబు, గోవింద్ మరియు బందు మిత్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# అంకితభావంతో సేవలందించ శ్రీ నివసరావుకు ప్రశంసలు



**అమలాపురం, పెన్ పవర్, జనవరి 4:** పీవీ శ్రీనివాసరావు తన పదవి కాలమంతా అత్యంత నిబద్ధత క్రమశిక్షణతో మత్స్య రంగ అభివృద్ధి పట్ల 33 సంవత్సరాలు నిర్విరామంగా అంకితభావంతో సేవలందిస్తూ పలువురి ఉన్నతా ధి కారుల మన్ననలను పొందా రని రెవిన్యూ డివిజనల్ అధి కారిని కొత్త మాధవి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బోడసకుర్రు బి ఆర్ కె ఫంక్షన్ హాల్ నందు డిసెంబర్ 31న పదవి విరమణ చేసిన శ్రీ పీవీ శ్రీనివాసరావు పదవీ విరమణ వీడ్కోలు సత్కార సభ జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేపల ఉత్పత్తి పెంపుదల, మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాల అమలు, మరియు రంగ అభివృద్ధికి మార్గదర్శక చర్యలు చేపట్టి ఆయన శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారన్నారు.పదవి విరమణ వీడ్కోలు సభకు హాజరైన వివిధ శాఖాధికారులు, మత్స్యశాఖ సిబ్బంది, గౌరవ నీయులైన ప్రజా ప్రతినిధులు, మరియు ఇక్కడకు విచ్చేసిన అందరికీ ఆమె హృద య పూర్వక ధన్యవాదాలు తెలిపారు ఒక విశిష్ట సంద ర్భాన్ని పురస్కరించుకుని ఒక చోటకు వచ్చామన్నారు జిల్లా మత్స్యశాఖ అధి కారిగా శ్రీనివా సరావు సుదీర్ఘ సేవాకాలాన్ని పూర్తి చేసి, పదవీ విరమణ పొందారని ఈ సందర్భంగా ఆయనకు మనందరి తరపున హృదయపూర్వక అభినం దనలు తెలియజే స్తున్నాన న్నారు. ఆయన సమర్థ నాయ కత్వంలో మత్స్యకార సంఘాల బలోపేతం, పలు అభివృద్ధి పథకాల సమర్థ అమలు, మరియు ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియో గించి శాఖ పురోగాభివృద్ధికి అభివృద్ధికి అంకితభావంతో సేవలం దించారన్నారు. పలువురు వక్తలు ప్రసంగిస్తూ ఆయన కృషి వల్ల మత్స్య శాఖ జిల్లా అభి వృద్ధిలో ఒక ప్రధాన భాగ స్వామిగా ఎదిగిందన్నారు. పదవి విరమ ణ అనంతరం ఆరోగ్యం మంచిగా ఉండాలని, భవిష్యత్తు జీవితంలో ఆనందం, సౌఖ్యం, సంతృ ప్తితో నిండాలని ఆకాంక్షిం చారు. జిల్లా మత్స్య శాఖ అధికారిగా దీర్ఘకాలం సేవలందించిన పి.వి. శ్రీనివాస రావు పదవీ విరమణ సందర్భం లో ఆయనను ఘనంగా సన్మా నించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. శ్రీనివా సరావు తమ సేవా కాలంలో క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్య తాయుత మైన పాలనకు ప్రతీకగా నిలిచాయన్నారు. మత్స్య కారుల సంక్షేమం, శాఖాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థ వంతమైన అమలు కోసం వారు చూపినఅంకితభావం ప్రశంసనీయమన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యల ను అవగాహన చేసుకొని, మానవీయ దృక్పథంతో పరిష్కారాలు చూపిన అధికారిగా వారు అందరి మన్ననలను పొందారన్నా రు.ఒక అధికారిగా మాత్రమే కాకుండా, సహోద్యోగులకు మార్గదర్శకుడిగా, సిబ్బంది కి ప్రేరణగా, మత్స్యకారుల కు నమ్మకంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాసరావు , అని వారు సేవలు జిల్లాలో మత్స్యశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతా యన్నారు.పదవీ విరమణ అనేది సేవలకు ముగింపు కాదనీ, అది కొత్త అధ్యాయానికి ఆరంభమన్నారు రాబోయే రోజుల్లో కూడా వారు తమ అనుభవం, విజ్ఞానంతో సమాజానికి మార్గనిర్దేశం చేస్తారని ఆశిస్తున్నానమన్నారు. ఆరోగ్యం, ఆనందం, కుటుంబ సమేతంగా శాంతియుతమైన జీవితం వారికి కలగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నా ను.ప్రభుత్వ యంత్రాంగాని కి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపో తాయన్నారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసి, ప్రేమాభిమానాలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్ర మంలో సన్మాన గ్రహీత శ్రీనివాసరావు ప్రసంగిస్తూ సర్వీసులో సహక రించిన ప్రతి ఒక్కరికి పేరుపే రునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో అడిషనల్ డైరెక్టర్లు విజయవాడ, చంద్రశేఖర్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ మరియు ప్రిన్సిపల్ ఎస్ ఐ ఎఫ్ టి డాక్టర్ అంజలి, ఆర్డీవో, రిటైర్డ్ ప్రిన్సిపల్ పి కోటేశ్వరావు, కృష్ణారావు, కాకినాడ, నాగరాజు మచి లీపట్నం, పీ వీ సత్యనారాయణ రిటైర్డ్ డిడి, లాల్ మహమ్మద్, జెడి హెడ్ ఆఫీస్ విజయ వాడ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి

- జిల్లా కు గుర్తింపు తీసుకు రావాలి
- రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు



**అమలాపురం, పెన్ పవర్, జనవరి 4:** ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్య క్రమా లు క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు పరుస్తూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యా తులు తీసుకు రావాలని రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం రెవెన్యూ డివిజన్, అమలాపురం మండల పరిధిలోని వన్నె చింతలపూడి గ్రామంలో క్షత్రియ సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఆదివారం అమలాపురం విచ్చేసి న దర్భంగా, అమలాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కె మాధవి ఆయనకు ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఉప సభాపతి కి ఆమె పుష్ప గుచ్ఛం అంద జేసి, మర్యాద పూర్వకంగా అభి నందనలు తెలియ జేశారు. కోనసీమ జిల్లా అధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉపసభాపతి కి సాంప్రదాయ పద్ధతిలో పూల మాలలతో స్వాగతం తెలిపి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమా లపై అధి కారులు వివరణ ఇచ్చారు. జిల్లా అభి వృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభు త్వం తీసుకుంటున్న చర్యలపై సంక్షిప్తంగా చర్చించి ఉపసభా పతి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్య క్రమా లు క్షేత్రస్థాయిలో సమర్థవంతం గా అమలు పరుస్తూ కోనసీమ జిల్లాకు మంచి పేరు ప్రఖ్యా తులు తీసుకు రావాలని ఉప సభాపతి అధికారులకు సూచిం చారు ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల వర్తింపు ద్వారా మెరుగైన సేవలు అందించేం దుకు అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బం ది పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు మహా సభలలో యువకవి సత్కారం



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి:4:**ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలు జనవరి 3,4,5 తేదీలలో

'ఆంధ్రమేవ జయతే' అనే నినాదంతో ముమ్మారు గిన్నిస్ ప్రపంచ రికార్డుల గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షులుగా గుంటూరులో ఘనంగా నిర్వహించబడున్నాయి. ఈ ప్రపంచ తెలుగు మహా సభలలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం లక్ష్మీవాడ గ్రామానికి చెందిన లిప్రముఖ యువ కవి మధు ఎలిపే ను ఆహ్వానించారు.తెలుగు పద్యం ఆదరణ కోల్పోతున్న నేటి తరుణంలో అనేక పద్యాలు రాస్తూ, తెలుగు భాషకై కృషి చేస్తున్న ఎలిపే మధును ఈ సందర్భంగా నిర్వాహకులు డా యస్.యస్.కల్లూరి, కొత్తగూడెం రాజేష్,మధును ఘనంగా సత్కరించారు.

# వివో ఏ ఎన్నిక సరికాదు



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి:4:**వివోఏ ఎంపికలో అన్యాయం చేశారు.బొంతువారి పేట డ్వాక్రా సంఘసభ్యులు.సుమారు 30 సంవత్సరాలుగా డ్వాక్రా సంఘ వివోఏ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ,డ్వాక్రాసంఘాల బలోపేతానికి పల్లంకురు ప్రాంతంలో ఎనలేని కృషి చేసిన డెక్కల మంగాదేవి అనుకోని హఠాత్పరిణామం వల్ల ఇటీవల సంవత్సర క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది. అప్పటినుండి ఆప్రాంత పరిధిలో గల డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలు పక్కసంఘాల వివోఏలు చూడడం జరుగుతుంది. వివోఏ మృతితో శోకసంద్రంలో ఉన్న కుటుంబసభ్యులు,ఆరు నెలల తర్వాత డెక్కల మంగాదేవి స్థానంలో ఖాళీగా వున్నా పోస్టును భర్తీచేస్తే కుటుంబ సభ్యులకుమాత్రమే ఇవ్వాలని 30 సంఘాల ప్రతినిధులు మండలం మహిళా సమైక్యకు,ఉన్నతఅధికారులకు, నాయకులకు,గ్రామసర్పంచ్లకు తెలియచేసినప్పటికి పట్టించుకోలేదు సరికదా, మృతురాలు అనేక తప్పిదాలు చేసిందనడం దారుణం అని ఆదివారం దేక్కల మంగాదేవి కుటుంబసభ్యులు మరియు డ్వాక్రా సంఘసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.పల్లంకుర్రు వివోఏ ఎంపికలో అర్హత ప్రమాణాలు పాటించకుండా,మెజారిటీ గ్రూపు సభ్యుల వినతులు స్వీకరించకుండా,గ్రామ పెద్దలకు తెలియజేయకుండా,రాజకీయ దురుద్దేశంతో సిసి రఘురాం, ఏపిఎం శ్రీనివాసరాజు అర్హతలేని వివోఏ ను డెక్కల మంగాదేవి స్థానంలో ఎంపిక చేశారని కోడలు వాపోయారు.మానవతా దృక్పథంతో మండలమహిళా సమైక్య యానిమేటర్లు,సీసీలు,ఎపియం మరియు ఉన్నతాధికారులు ఆలోచనచేసి ఎన్నాళ్ళు డ్వాక్రా సంఘాన్ని నమ్ముకుని, కుటుంబాన్ని పోషించుకున్న దేక్కల మంగాదేవి కుటుంబానికి అండగా ఉండలాని పల్లంకుర్రు పరిధిలో గల, బొంతువారిపేట వివిధ సంఘాల గ్రూప్ సభ్యులు,కుటుంబ సభ్యులు ఆదివారం మీడియాకు తెలియచేసారు.

# మాజీ మంత్రివర్యులు డా. మెట్ల సత్యనారాయణరావు ప్రజా నాయకులు



ఆశయ సాధనకు కృషి చేస్తాను ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం, పెన్ పవర్, జనవరి 04:**మెట్ల ప్రజానాయకులని ఆయన

ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన అందరికి ఆదర్శనీయులు అని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మాజీ మంత్రివర్యులు స్వర్గీయ డా. మెట్ల సత్యనారాయణరావు

84వ జయంతి ని ఆదివారం నిర్వహించారు. నల్లవంతెన వద్ద ఉన్న డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం కిమ్స్ ఎదురుగా గల డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు ఘాట్ నందు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ డా.మెట్ల ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలియజేసారు, ఆయన అందరికి ఆదర్శనీయులు అని కొనియాడారు

ఈ కార్యక్రమం లో ఎంపీ హరీష్ మాధుర్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిరాజు, మెట్ల రమణ బాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మెట్ల అభిమానులు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి




జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

**అమలాపురం జనవరి 4:** మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకుని సమస్యలను సమగ్రంగా పరిష్కరించు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఆదివారం ఒక ప్రకటనలో అర్జీదా రులకు పిలుపు నిచ్చారు ఈనెల 5 వతేదీ సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని ఉదయం 10:00 నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు జిల్లాస్థాయిలో సమస్యలు ఉన్నవారు ఈ యొక్క జిల్లాస్థాయి ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాల ని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగిం చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపో యినా, లేదా తమ ఫిర్యా దులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడా నికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీ దారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ డానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ చ్చున్నారు. అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. రెవెన్యూ క్లినిక్ పేరిట నాలుగు కౌంట ర్లు సమస్యలు పరిష్కారం కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్య క్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొం టారని కావున స్వయంగా వారి దృష్టికి సమస్యలను తీసుకుని వెళ్లే అవకాశం ఉందన్నారు జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆమె ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# నగర వాతావరణ కాలుష్య పరిస్థితి ఆందోళన కరం

- కాలుష్య నియంత్రణకు కూటమి ప్రభుత్వ చర్యలు శూన్యం
- బి మాజీ ఎంపీ మార్గాని భరత్


**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి, 4 :**నగర వాతావరణ కాలుష్య పరిస్థితి

ఆందోళన కరం గా మారిందని, కాలుష్య నియంత్రణ పై కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టక పావడంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆందోళన వ్యక్తం చేశారు.

సహజంగా వాతావరణ కాలుష్యం గురించి మాట్లాడుకున్నప్పుడు భారతదేశంలో ఢిల్లీ మహానగరం పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు వాటి నుంచి వచ్చే కాలుష్యం వలన అక్కడి గాలి నాణ్యత సూచిక సుమారు 230 నుండి 250 వరకు ఉంటుందన్నారు. అక్కడ పండించిన వరి ,గోధుమ పంటలు పూర్తయిన తర్వాత కాల్చడం వలన వచ్చే పొగ వలన వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. రాజమండ్రి నగరం లో ఉదయం 11 గంటలకు గాలి నాణ్యత సూచిక ప్రకారం 234 సూచిస్తుందన్నారు.

గాలి నాణ్యత సూచిక ప్రకారం 150 నుండి 200 వరకు ఉంటే అనారోగ్యకరంగా ఉన్నదని, 250 పైన ఉంటే ప్రమాదకరంగా ఉన్నదని తెలియపరుస్తుందన్నారు. సిటీ కాలుష్య తీవ్రత అనారోగ్యకరం నుండి ప్రమాదకరం మధ్యలో ఉన్నదన్నారు.

గతంలో నగరంలో కాలుష్య తీవ్రత 50 మధ్యలో ఉన్న పరిస్థితులు ఉండేవి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నవంబర్ 24 వ తారీకు 2021 వ సంవత్సరం కాలుష్య రహిత ఉత్తమ పది నగరాల వెలువరించిన జాబితాలో సిటీ గాలి నాణ్యత సూచిక 29 తో ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. పరిస్థితి తీవ్రతరం అవుతుందనీ , కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమన్నారు. గతం లో జగన్ ప్రభుత్వంలో యువత హరిత పేరిట వేల మొక్కలను నగరం అంతా విద్యార్థుల సహాయ సహకారాలతో నాటించామన్నారు కొన్నిచోట్ల వృక్షాలుగా కూడా మారాయినీ కొన్నిచోట్ల పబ్లిసిటీ పిచ్చితో మొక్కలను పెకిలించడం వంటి చర్యలు లోకేష్ పర్యటన లో ఈ కూటమీ ప్రభుత్వం చేసిందన్నారు. ఈ కాలుష్యం తీవ్రత ప్రమాదకరంగా ఉంటే గోదావరి పుష్కరాలు రానున్నాయినీ ,కోట్ల మంది ప్రజలు రావడం జరుగుతుందనీ పరిస్థితి ఘోరంగా మారనుందనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున, ప్రజల తరపున విజ్ఞప్తి చేసారు.



# మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి తాను ఎప్పటికీ వ్యతిరేకం కాదు

- కాళ్లకింద వేసి తొక్కామని కూటమి ప్రభుత్వం వారు చెబుతున్నారు
- వైయస్సార్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 4:**రావులపాలెం గ్రామంలో చోటుచేసుకున్న విగ్రహ ఏర్పాటు వివాదంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మరోసారి స్పష్టమైన వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ,

మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి తాను ఎప్పటికీ వ్యతిరేకం కాదని, అయితే విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచుకున్న స్థలం రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే ప్రమాదకర ప్రాంతం కావడంతోనే అభ్యంతరం వ్యక్తం చేశానని స్పష్టం చేశారు. ముందుగా కాపు శ్రీకృష్ణదేవరాయల కళ్యాణ మండపం వద్ద విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించి, అక్కడి నుంచి ప్రమాదాలు జరిగే ఎంకేఆర్ జంక్షన్ ప్రాంతానికి ఎందుకు మార్చారో వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించిందని, భవిష్యత్తులో కూడా ప్రమాదాలు జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని ఆయన ప్రశ్నించారు.

మహనీయుడు శ్రీకృష్ణదేవరాయల వారి చిత్రపటాన్ని అవమానించామని, కాళ్లకింద వేసి తొక్కామని కూటమి ప్రభుత్వం వారు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని చిర్ల జగ్గిరెడ్డి ఖండించారు. ఆ ఆరోపణల్లో నిజం లేదని, ఒకవేళ తాను మహనీయుడి చిత్రపటాన్ని అవమానించినట్టు నిరూపిస్తే ఎంతటి శిక్షకైనా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.

అంతటి మహనీయుని విగ్రహాన్ని అర్ధరాత్రి పూట ప్రతిష్టించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించిన ఆయన, ప్రజలతో చర్చించి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తని, రోడ్డు ప్రమాదాలు జరగని అనుకూలమైన స్థలంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తమ పార్టీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో కూడా వివిధ వర్గాల నుంచి సర్ ఆర్థర్ కాటన్, అల్లూరి సీతారామరాజు, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, హనుమాన్ విగ్రహాలు ఏర్పాటు చేయాలనే అభ్యర్థనలు వచ్చినప్పుడు, ఆ ప్రాంతాల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణంగా అప్పట్లో తిరస్కరించామని గుర్తుచేశారు. అదే విధంగా ఇప్పుడు కూడా ప్రజల భద్రతే ముఖ్యమన్న ఉద్దేశంతోనే తాను అదే అభిప్రాయంపై ఉన్నానని చెప్పారు.ఎంకేఆర్ జంక్షన్ పరిసర ప్రాంతంలో నాలుగు కళ్యాణ మండపాలు, పాఠశాలలు, ఆసుపత్రులు ఉండటంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, అలాంటి చోట విగ్రహం ఏర్పాటు చేయడం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పులు, పంచాయతీ తీర్మానాలు ఉన్నప్పటికీ అక్రమంగా అర్ధరాత్రి పూట విగ్రహాన్ని ప్రతిష్టించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తాము ప్రతిపక్షంలో ఉండి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే తమపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోందని చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. మరోసారి స్పష్టంగా చెబుతూ,

శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహంపై తనకు ఎలాంటి వ్యతిరేకత లేదని, ప్రజలకు ఇబ్బందులు కలగని, ట్రాఫిక్ సమస్యలు లేని ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తన వంతు సహాయ సహకారాలు అందించడం తనకు అదృష్టంగా భావిస్తానని తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com